జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 7 జనవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 285 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ..

- దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదు
- బాంబ్ పేల్చిన ఐసీఎంఆర్
- హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉంది
- శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉంది
- వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి

# కుప్పం.. ఇక స్వర్ణం

- విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- స్వర్ణ కుప్పం విజన్-2029 ఆవిష్కరణ..
- "అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం
- విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు
- ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు
- ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు.




**కుప్పం**

"రాబోయే రోజుల్లో కుప్పంను ఎలా అభివృద్ధి చేస్తామో ప్రణాళికలు రచించాం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ద్రవిడ యూనివర్సిటీలో 'స్వర్ణ కుప్పం-విజన్ 2029' డాక్యుమెంట్ ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ పారిశ్రామికవేత్త ఉండాలనేది తన విజన్ అని చెప్పారు. ఏటా ఎలాంటి పనులు చేపట్టాలం దానిపై ఆలోచన చేశాం. కుప్పానికి పెట్టుబడులు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తాం. జీవితం ఎవరికీ జాక్‌పాట్ కాదు. ఒకసారి అవకాశం వస్తుంది.. దాన్ని సద్వినియోగం చేసుకోకపోతే వైకుంఠపాళి తరహా పరిస్థితే ఎదురవుతుంది. రాజకీయం, వ్యాపారం సహా అన్ని రంగాలకూ ఇది వర్తిస్తుంది. ఈసారి నియోజకవర్గాల వారీగా విజన్ తయారు చేస్తున్నాం. ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆకాంక్షలను ఎప్పటికప్పుడు నెరవేర్చగలిగితే.. అలాంటి నేతలు శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉంటారు. తెదేపా ఆవిర్భావం తర్వాత కుప్పంలో తెదేపా తప్ప వేరే పార్టీ జెండా ఎగరలేదు. పోటీ చేసిన అన్ని సార్లూ ప్రజలు గెలిపించారు. కుప్పం ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ధన్యవాదాలు. విజన్ డాక్యుమెంట్ విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ప్రతి ఇంటిలోనూ దీనిపై చర్చ జరగాలి. ఉద్యోగాలు చేయడమే కాకుండా ఇవ్వాలనే ఆలోచన యువతలో ఉండాలి" అని చంద్రబాబు అన్నారు. వైకాపా హయాంలో రాష్ట్రం వెనుకబడిందని.. - మిగతా3లో




## గత ప్రభుత్వం రైతులను విస్మరించింది

- చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారు: నాదెండ్ల
- రైతులకు సరిగా ధాన్యం డబ్బులు ఇవ్వలేదని విమర్శలు
- కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాల్లో సంక్రాంతి తీసుకొచ్చిందని వెల్లడి
- ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**విజయవాడ**

గత ప్రభుత్వం రైతులను విస్మరించింది అంటూ రాష్ట్ర పౌరసంఫరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోషల్ మీడియాలో స్పందించారు. వైసీపీ వాళ్లు రైతులకి ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గణాంకాలే చెబుతున్నాయని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం రైతుల కుటుంబాల్లో సంక్రాంతి తీసుకువచ్చిందని తెలిపారు. - మిగతా3లో




## డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో

- మళ్లీ నిర్వహించేది ఎప్పుడో తెలుసా..?
- షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా
- తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది.
- భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది
- చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది



## విడాకులు ఉండవు..

### పొత్తుపై తేల్చేసిన లోకేష్

- కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారు
- కూటమిలో మిస్ ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవు
- ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోంది
- రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుంది
- గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడింది

# ఆ పథకానికి కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం

- కుప్పంలో 53,314 విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయి
- సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడి
- ప్రతీ ఇంటిని ఓ విద్యుదుత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారు.
- ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60 శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోంది
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విజయవాడ**

పీఎం సూర్యఘర్ పథకానికి కుప్పం నియోజకవర్గం కేరాఫ్ అడ్రెస్‌గా నిలువనుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కుప్పంలో 53,314 విద్యుత్ కనెక్షన్లు త్వరలోనే సౌర విద్యుత్‌తో అనుసంధానం కానున్నాయన్నారు. సుమారు 2,66,15,521 చదరపు అడుగుల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రంగం సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఒక నియోజకవర్గంలో భారీ ఎత్తున గృహ - మిగతా3లో



## ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు

- ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన ఈసీ
- 2,10,81,814 మంది పురుష ఓటర్లు
- 2,02,88,549 మంది మహిళా ఓటర్లు
- రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు

**విజయవాడ**

ఏపీలో సవరించిన తుది ఓటర్ల జాబితాను ఆ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఆ జాబితా ప్రకారం 2025 జనవరి 1వ తేదీ నాటికి ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 2,10,81,814 మంది పురుష ఓటర్లు, 2,02,88,549 మంది మహిళా ఓటర్లు ఉన్నారని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే 66,690 మంది సర్వీస్ ఓటర్లు, 3400 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని - మిగతా3లో

# పేషీల్లో టెన్షన్.. టెన్షన్

### ఏపీలో మంత్రుల పేషీల్లో చేతివాటం!

### బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్న కొందరు సిబ్బంది

### అత్యంత రహస్యంగా నివేదిక తెప్పించుకున్న మంత్రి లోకేష్

**అమరావతి**

కూటమి ప్రభుత్వంలోని పలువురి మంత్రుల వద్ద పని చేస్తున్న సిబ్బంది గతంలో ఎప్పుడూ లేనివిధంగా బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం మంత్రులను కలిసేందుకు పేషీలకు వచ్చే వారి నుంచి అక్కడ పని చేస్తున్న సిబ్బంది బహిరంగంగానే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇంకొందరైతే మంత్రులను కలువాలంటే అందుకు అదనంగా కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. ఈ విషయాలు మంత్రులకు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంతో వారి వసూళ్లకు నేరుగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కన్పిస్తోంది. మంత్రుల పేషీల్లో పని చేస్తున్న కొందరు ఉద్యోగుల వ్యవహారం వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని, నేరుగా ఆయా మంత్రులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదని కొందరు టీడీపీ నేతలు లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో ఆయన ఇంటలిజెన్స్ వర్గాలను రంగంలోకి దింపి ఏ మంత్రుల పేషీల్లో అవినీతి ఎక్కువ జరుగుతోందనే విషయాన్ని రహస్యంగా నివేదిక తెప్పించుకున్నట్లు ప్రభుత్వంలో పెద్ద ఎత్తున చర్చ - మిగతా3లో






## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం

- రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన
- చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు
- కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు"
- ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా?

# డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో

స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన డాకింగ్ టెస్ట్‌ను ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొంది. డాకింగ్ ప్రక్రియను వాయిదాకు గల కారణాలను వెల్లడించలేదు. కేంద్ర ఎర్త్ సైన్స్ మంత్రి జితేంద్ర సింగ్ స్పాడెక్స్ మిషన్‌కు ఇండియన్ డాకింగ్ టెక్నాలజీగా నామకరణం చేశారు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది. మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాలను భూమి తక్కువ కక్ష్యలో ఒకదానితో మరొకదాన్ని ఇస్రో అనుసంధించనున్నది. ఇప్పటి వరకు, రష్యా, అమెరికా, చైనాకు మాత్రమే క్లిష్టమైన ఈ సాంకేతిక టెక్నాలజీ అందుబాటులో ఉన్నది.
ఇస్రో సైతం ఈ ఘనతను సాధించేందుకు రెడీ అవుతున్నది. ఇందులో ఇస్రో విజయవంతమైన డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనున్నది. ప్రక్రియలో భాగంగా దాదాపు గంటకు 28,800 కిలోమీట్ల వేగంతో ప్రయాణించే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను అనుసంధానం చేస్తారు. టెస్ట్‌లో సెన్సార్ సెట్‌ని ఉపయోగించి ఉపగ్రహాల వేగాన్ని తగ్గించి.. ఆ తర్వాత ఒకదానితో ఒకటి అనుసంధానిస్తారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారతీయ డాకింగ్ మెకానిజంపై ఇస్రో ఇప్పటికే పేటెంట్ తీసుకుంది. డాకింగ్ అనేది సంక్లిష్టమై పక్రియ. ఎందుకంటే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను కక్ష్యలో ఉంచాలి. ముఖ్యంగా ఒకదానితో మరొకటి ఢీకొట్టకుండా చూడాల్సి ఉంటుంది.
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4




మిషన్‌కు సిద్ధమవుతుంది. చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది. ఈ మిషన్‌ను రెండు విడుతలుగా చేపట్టనున్నది. ఈ క్రమంలో డాకింగ్‌లో నైపుణ్యం సాధించడం తప్పనిసరని ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. ఇక స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా డిసెంబర్ 30న శ్రీహరికోటలోని లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్ఎల్వీ సీ-60 వాహహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్‌డీఎక్స్01(చేజర్), ఎస్‌డీఎక్స్02(టార్గెట్) అనే 440 కిలోలు ఉన్న రెండు చిన్న ఉపగ్రహాలను ఈ వాహకనౌక నిర్ణీత భూ దిగువ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వీటిని భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో ఈ రెండింటినీ 3 మీటర్ల సమీపానికి చేర్చి డాకింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

# ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ

**న్యూఢిల్లీ:** దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది.

### కర్ణాటకలో హెచ్ఎంపీవీ కేసులు.. అప్రమత్తమైన ఢిల్లీ ప్రభుత్వం

కర్ణాటక రాజధాని బెంగళూరులో, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో హెచ్ఎంపీవీ కేసులు నమోదైన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్‌ను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖలకు ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆదేశాలు జారీచేశారు. శ్వాసకోశ సంబంధ అనారోగ్యానికి దారితీసే ఈ వైరస్ విస్తృతమైతే తీసుకోవాల్సిన చర్యలపై అన్ని ఆస్పత్రులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యమంత్రి భరద్వాజ్ సూచించారు. ఈ వైరస్ కట్టడికి సంబంధించిన చర్యలపై అప్‌డేట్స్ కోసం ఢిల్లీ ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ ఎప్పటికప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రతింపులు జరుపుతుండాలని ఆయన ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం తాత్సారం చేయవద్దని హెచ్చరించారు. వైరస్‌కు సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ ఉన్నా తక్షణమే తన



దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. వైరస్‌ను అడ్డుకునే ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు, సూచనలు కావాలన్నా తనను ఫోన్‌లో సంప్రదించాలని ఆదేశించారు. ప్రతిరోజు మూడు ఆస్పత్రులను తనిఖీ చేయాలని, సంబంధిత రిపోర్టులను ఎప్పటికప్పుడు తనకు పంపించాలని ఢిల్లీ ఆరోగ్య కార్యదర్శికి మంత్రి ఆదేశాలు జారీచేశారు.

### వైరస్ పట్ల అప్రమత్తం..

అయితే ప్రస్తుతం చైనాలో వ్యాపిస్తున్న హెచ్ఎంపీవీ.. అదే జాతి ఇదేనా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం కూడా హెచ్చరికలు జారీ చేసింది. హెచ్ఎంపీవీ.. కి సంబంధించి ఆరోగ్య శాఖ ఒక సలహా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనేది ఇప్పుడు తెలుసుకుందాం. ఈ క్రమంలో హెచ్ఎంపీవీ.. సంక్రమణ ఇప్పటికే భారతదేశంతో సహా అనేక దేశాలలో వ్యాపిస్తోందని, వివిధ దేశాలలో సంబంధిత శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా వైరస్ వ్యాధిగ్రస్తుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### హెచ్ఎంపీవీ.. వైరస్ విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు

1. తుమ్మేటప్పుడు, దగ్గుతున్నప్పుడు రుమాలు, గుడ్డ ఉపయోగించడం
2. దగ్గు, జలుబుతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి
3. ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ ఉపయోగించండి
4. కరచాలనం చేయకూడదు
5. ఒకే రుమాలను అనేక మంది ఉపయోగించవద్దు
6. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం ఆపండి
7. ఇన్ఫెక్షన్ వస్తే సొంతంగా మందులు తీసుకోవాలి

# మహిళలకు రూ.2.500.. ప్రకటించిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం "ప్యారీ దీదీ యోజన"ను ప్రకటించింది. ఈ స్కీమ్ కింద మహిళలకు నెలనెలా రూ.2,500 ఆర్థిక సాయం అందనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసింది. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో



కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ పథకాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కర్ణాటక మోడల్ తరహాలోనే 'ప్యారీ దీదీ' పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని, తొలి మంత్రివర్గ సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఖరారు చేస్తామని డీకే చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండటంతో పార్టీలన్నీ ప్రధానంగా మహిళా పథకాలపై దృష్టి సారిస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని సాధించింది. ఈ విజయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ముఖ్యమంత్రి లడ్కీ బహిన్ యోజన' కీలక పాత్ర పోషించినట్టు రాజకీయ విశ్లేషకులు తేల్చిచెప్పారు.

### కాంగ్రెస్‌పై పెరుగుతున్న నమ్మకం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుండటంతో ప్రజల్లోనూ నమ్మకం పెరిగినట్టు ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, జారా?ండ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఏవైతే వాగ్దానాలు చేశామో వాటన్నింటిని అమలు చేశామని, ప్రజావిశ్వాసాన్ని పొందగలిగామని చెప్పారు. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కలల్లో విహరిస్తుంటారని, 11 ఏళ్లుగా ఢిల్లీ పరిస్థితి దిగజారిందని, ఎడ్యుకేషన్ మోడల్, ఉచిత విద్యుత్, ఉచిత నీళ్లు, అవినీతిని అంతం చేయడం వంటి హామీలన్నీ పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నాయి. ఢిల్లీలో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు 60 సీట్లలో ఆప్ గెలుపొందగా, బీజేపీ 8 సీట్లు గెలుచుకుంది.

## మహాకుంభ్ ప్రయాగ్‌రాజ్ యుద్ధభూమిగా మారుతుంది.. ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు

సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాను అడ్డుకుంటామని హెచ్చరించాడు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ మహాకుంభ మేళాపై దాడులు చేసి భగ్నం



చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా 'చలో ప్రయాగ్‌రాజ్'కు పిలుపునిచ్చాడు. లఖ్‌నవూ, ప్రయాగ్‌రాజ్‌లోని విమానాశ్రయాల్లో ఖలిస్తానీ, కశ్మీరీ జెండాలను ఎగురవేయాలని ఆయన మద్దతుదారులను కోరాడు. 'మహాకుంభ ప్రయాగ్‌రాజ్ 2025 యుద్ధభూమిగా మారుతుంది' అంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. కాగా, పన్నూన్ ఇలా బెదిరింపులకు పాల్పడటం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలోనూ అనేక సార్లు ఇలాంటి హెచ్చరికలే చేశాడు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగి 40 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని వాటిలో సిక్కులు ప్రయాణించొద్దని, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మూసివేస్తారని, అయోధ్య రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం వంటి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి, 32 మందికి గాయాలు



**తిరువనంతపురం:** బస్సు లోయలో పడిన దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మరణించగా.. మరో32 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన కేరళలోని కొటరక్కర-దిండిగల్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అందులోభాగంగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్రేక్ ఫెయిల్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులోని తాంజావూర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు తిరిగి స్వస్థలం అలప్పుజా జిల్లాలోని మావెలిక్కరకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇడుక్కి జిల్లాలోని కల్లివాయల్ ఎస్టేట్ సమీపంలో ఈ రోజు ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుందని వివరించారు. ఈ ప్రమాదంలో మరణించిన నలుగురు మృతులు.. అరుణా హరి (55), రామ్మోహన్ (40), సంగీత (45), బిందు ఉన్నితాన్ (59)గా గుర్తించామన్నారు. వీరంతా మావెలిక్కర వాసులను చెప్పారు. పర్వత ప్రాంతంలో మలుపు తిరిగే క్రమంలో బస్సు బ్రేకులు ఫెయిల్ అయి.. అదుపు తప్పి 70 అడుగుల లోతు ఉన్న భారీ లోయలోకి పడి పోయిందన్నారు. స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ సంస్థకు చెందిన సిబ్బంది సహయంతో.. సహాయక చర్యలు చేపట్టామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదానికి గురైన బస్సు కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు అని వారు పేర్కొన్నారు.

## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం

**న్యూఢిల్లీ:** బీజేపీ నేత రమేష్ బిధూరి తనపై చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంటతడి పెట్టారు. రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అతిషి ఇంటిపేరుపై బిధూరి చేసిన వ్యాఖ్యలు వివాదం కావడంతో ఆమె మీడియా ముందుకు వచ్చారు.



"రాజకీయాలు ఎందుకు ఇంతలా దిగజారిపోయాయి? ఆయన (బిధూరి) పదేళ్లుగా కల్కాజీ నియోజకవర్గానికి చేసిన పనులు ఉంటే వాటి గురించి చెప్పుకోవచ్చు. చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు. కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు" అని అతిషి ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తన జీవితమంతా ఒక టీచర్‌గా పనిచేశారని, పేద, మధ్యతరగతికి చెందిన వేలాది మంది పిల్లలకు పాఠాలు చెప్పారని, ఇప్పుడు ఆయన వయస్సు 80 సంవత్సరాలని తెలిపారు. ఆయన నిజంగానే అస్వస్థతతో ఉన్నారని, ఎవరో ఒకరి సాయం లేకుండా నడవలేకపోతున్నారని చెప్పారు. ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా? ఒక వృద్ధుడిపై నిందలు వేస్తారా? ఈ దేశ రాజకీయాలు ఇంతలా దిగజారిపోతాయని తాను ఎన్నడూ అనుకోలేదని అతిషి తెలిపారు.

### బిధూరి ఏమన్నారు?

అతిషి ఇంటిపేరు 'మార్లేనా' అని.. 'సింగ్'గా పేరు మార్చుకున్నారని రోహిణిలో జరిగిన బీజేపీ పరివర్తన ర్యాలీలో బిధూరి అన్నారు. కల్కాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అతిషి కొద్ది కాలం క్రితమే తన ఇంటిపేరును వదులుకున్నారని చెప్పారు. కల్గాజీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రమేష్ బిధూరి పోటీ చేస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య.. మందుపాతర పేలి ఎనిమిది మంది జవాన్లు మృతి



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే కూంబింగ్ తర్వాత తిరిగి వెళ్తున్న జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు జరిగిన పరిసర ప్రాంతాల్లో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనను బస్తర్ రీజియన్ ఐజీ ధృవీకరించారు.

## ఢిల్లీ ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన ఈసీ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఓటర్ల తుది జాబితాను ఢిల్లీ ఎన్నికల కమిషన్ సోమవారంనాడు విడుదల చేసింది. అప్‌డేట్ చేసిన జాబితా ప్రకారం దేశ రాజధానిలో 1,55,24,858 మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. వీరిలో 84,49,645 మంది పురుష ఓటర్లు, 71,73,952 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబిజాలో లేనివారు 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేదని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఎంత మంది కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది పేర్లను తొలగించారనే వివరాలు తాజా ఓటర్ల తాబితాలో ఈసీ పొందుపరిచింది. కాగా, మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున ఓటర్లను తొలిగించారని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలను న్యూఢిల్లీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ గత శనివారంనాడు తోసిపుచ్చారు.

# గత ప్రభుత్వం రైతులను విస్మరించింది

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. "జనవరి 5వ తేదీ నాటికి ఖరీఫ్ సీజన్లో 4,15,066 మంది రైతుల నుంచి 27,00,00 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశాము. బాధ్యతలు విస్మరించిన గత ప్రభుత్వం నాటి ఖరీఫ్ లో 2,12,431 మంది నుంచే ధాన్యం తీసుకొంది. మా ప్రభుత్వం ధాన్యం సేకరణ చేయడమే కాదు 24 గంటల లోపు రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తోంది. రూ.6,083.69 కోట్లు చెల్లింపులు చేశాం" అని నాదెండ్ల వివరించారు.

### ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను



ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో

సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# విడాకులు ఉండవు.. పొత్తుపై తేల్చేసిన లోకేష్

**భీమవరం :** కూటమిలో మిస్ ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అయితే కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ నుంచి జాతీయ స్థాయి వరకూ మనమందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల తండ్రిని కోల్పోయిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మను ఆయన నివాసంలో నారా లోకేష్ పరామర్శించారు.
అనంతరం కూటమిలోని పార్టీ శ్రేణులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. వంద సంవత్సరాల వెనక్కి పోయిందని ఆయన సోదాహరణగా వివరించారు.
ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాభివృద్ధి కోసం పాటుపడుతోన్నారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పాలని ఆయన కూటమిలోని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే మీరు తనతో సమన్వయం చేసుకోండి.. లేకుంటే.. మీతో తానే సమన్వయం చేసుకుంటానని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకానీ విడాకులు లాంటివి మాత్రం ఉండవని కుండ బద్దలు కొట్టారు.
గత ఎన్నికల్లో 94 శాతం సీట్లు ఎన్డీయే కూటమి సాధించిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సైకో పాలించాడని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ రోజుకూ తెలుగుదేశం పార్టీ అన్ కండిషనల్‌గా కొనసాగుతొందన్నారు. అయితే మనం ఏమి అడిగినా కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుందని వివరించారు. ఎక్కడైతే పవన్ అన్నపై దాడి చేశారో.. అక్కడే తనపై దాడి చేశారన్నారు. ఆ క్రమంలో నిలబడ్డాం కానీ.. భయపడలేదని ఆయన స్పష్టం చేశారు.
ఎస్ఐ వచ్చి రాత్రికి రాత్రి 52 మందిని రాజమండ్రి జైలుకు పంపించాడన్నారు. 151 స్థానాలు గెలిచిన పార్టీకి 11 స్థానాలను మాత్రమే ప్రజలు ఇచ్చారంటే.. మనం ఒళ్ళు దగ్గర పెట్టుకుని పని చేయాల్సి ఉందని కూటమిలోని పార్టీల కేడర్‌కు సూచించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఫించన్ అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం కోసం.. దేశ కోసం.. మనం పని చేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి డెవలప్డ్ కంట్రీ గా నిలబడాలనేది ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కల అని మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు.
మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నాం
రాబోయే మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పదివేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని చెప్పారు. ప్రపంచానికి టాటా బ్రాండ్‌ను పరిచయం చేసిన వ్యక్తి రతన్ టాటా అన్నారు. విలువలతో కూడిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని తెలిపారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్ దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్న వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు. హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు రూ.25 కోట్లు, హుద్ హుద్ తుపాను సమయంలో మూడు కోట్లు విరాళం ఇచ్చిన వ్యక్తి రతన్ టాటా అని గుర్తుచేశారు. భీమవరంలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. పెదఅయినంలో రతన్‌టాటా కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫైర్ బ్యాండ్ అని మంత్రి నారా లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు.
ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఉండి నియోజకవర్గ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. విద్యార్థులను చూస్తుంటే తన కాలేజ్ రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్నది తన మిత్రులు, బంధువులు అనే చెప్పారు. టీడీపీకి ఉండి నియోజకవర్గం కంచుకోట అన్నారు. ఆర్ఆర్ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్ అండ్ రెబల్ అని కొనియాడారు. ఏ పోలీసులయితే ఆయనను కొట్టారో వారికి సొంత నిధులతో వాహనాలు కొనిచ్చారని చెప్పారు.
ఏపీ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని... ప్రతీనెల రూ. 4 వేల కోట్లతో ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విద్యార్థులు ఒక అవకాశంగా మలుచుకోవాలని చెప్పారు. విద్యాశాఖ చాలా కష్టమైన శాఖ అని తెలిపారు. కష్టమైన శాఖలను ఎంచుకోవడం తనకు ఇష్టమన్నారు. కష్టకాలంలో మనతో నిలబడిన వారితో కలిసి వెళ్లాలని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలను మార్చాలని భావిస్తున్నామని అన్నారు. పాఠ్య పుస్తకాల్లో రాజకీయ నాయకుల ఫొటోలు లేవు అని చెప్పారు. పార్టీల రంగులు లేవు, తమకు ఆ పిచ్చి లేదని అన్నారు. చట్టాల్లో కాదు..మార్పు రావాల్సింది అవగావన పెంచుకోవడంలో రావాలని అన్నారు. ఆడ, మగ విషయాల్లో సమానత్వం రావాలని చెప్పారు. పాఠ్యాంశాల్లో ఆ అంశాలు ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ వద్దు క్యాంపెయిన్ రూపొందించామని తెలిపారు. విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో.. డోంట్ బీ ముఖేష్ అంటూ మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.
రతన్ టాటా మానవతావాది అని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తెలిపారు. లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన మహా పారిశ్రామిక వేత్త అని చెప్పారు. సంక్రాంతి పండుగలోపు రతన్ టాటా విగ్రహావిష్కరణ చేయాలని భావించామన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం రతన్ టాటాది అని చెప్పారు. గ్రామాల అభివృద్ధిలో స్థానికుల సహకారం అవసరమని ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అన్నారు.
రతన్ టాటా ప్రపంచ పారిశ్రామిక వేత్తల్లో దేశభక్తి, ప్రజాసేవే ధ్యేయంగా ఎదిగిన వ్యక్తి అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రశంసించారు. వ్యాపారం అంటే డబ్బు సంపాదించడమే కాదని చాటిచెప్పిన వ్యక్తి అని కొనియాడారు.అందుకే ఆయన ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన పేరు కనిపించదన్నారు. భారత దేశానికి వ్యతిరేకంగా ఏ దేశం మాట్లాడినా, దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ దేశానికైనా తన ఉత్పత్తులు ఆపేసిన వ్యక్తి రతన్ టాటా అని తెలిపారు. ఆయన చనిపోయినప్పుడు సాధారణ ప్రజలు కంటతడిపెట్టారని అన్నారు. ఆయన విగ్రహం ఆవిష్కరణకు ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తనకు భరోసా ఇచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఉద్ఘాటించారు. తాను గెలవాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులకు ఖచ్చితంగా చెప్పిన వ్యక్తులు చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు అని తెలిపారు. సీఎం చంద్రబాబు రాజకీయంగా గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనకు నచ్చకపోవచ్చు అని చెప్పారు. కాని అభివృద్ధి విషయంలో, సమన్వయం విషయంలో ఆయనకు ఎవరూ తక్కువ కాదని స్పష్టం చేశారు. మన మధ్య సమన్వయం దెబ్బతింటే, పార్టీల పరంగా మనకన్నా ప్రజలు ఎక్కువగా నష్టపోతారని అన్నారు. సమన్వయం దెబ్బతింటే మళ్లీ సైకో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

# సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్...

**విశాఖపట్టణం :** మూడు పార్టీల ముఖ్యనేతలు. మరోసారి ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారు. ఆరు నెలల కింద ఎన్నికలప్పుడు విజయవాడలో రోడ్ షో చేసిన ఆ నేతలు..ఇప్పుడు మళ్లీ సాగర తీరంలో సింగిల్ ఫ్రేమ్‌లో ఆకట్టుకోబోతున్నారు. ఆ అద్భుత సన్నివేశం కోసం మూడు పార్టీల నేతల క్యాడర్ వెయిట్ చేస్తున్నారు. మరోసారి ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదిక మీద కనిపించబోతున్నారు. ఒకే ఫ్రేమ్‌లో వాళ్ల అభిమానుల్లో, పార్టీ శ్రేణుల్లో ఆనందం నింపబోతున్నారు. ఇంతకీ ఆ ముగ్గురు ఎవరంటే ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఈ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం సమ్‌థింగ్ స్పెషలే. ముఖ్యంగా ఏపీ ఎన్నికల సమయంలో పవన్, మోదీ డిస్కషన్.. వీడియోస్, ఫొటోస్ ఎంతగా వైరల్‌గా మారాయో తెలియంది కాదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కలిసి రోడ్ షో చేసిన ఈ ముగ్గురు నేతలు..ఇప్పుడు మరోసారి ఒకే డయాస్ మీద అట్రాక్ట్ చేయబోతున్నారు. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఖరారైంది. షెడ్యూల్ కూడా ఫిక్స్ అయింది. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంకుస్థాపన కోసం వస్తున్న ప్రధాని మోదీ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌తో కలసి రోడ్‌షో చేయబోతున్నారు. అయితే ఏపీ ఎలక్షన్స్‌కు ముందు ఈ ముగ్గురు లీడర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో పబ్లిక్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో కూటమి బంపర్ విక్టరీ సాధించింది.కూటమి ప్రభుత్వం ఏర్పాటు సందర్భంగా ఏపీకి వచ్చిన ప్రధాని..ఆ తర్వాత ఈ ఏడాదిలో మొదటిసారి విశాఖకు రానున్నారు. భారీ విజయం దక్కించుకున్న కూటమి నేతలు చేయబోయే ర్యాలీపై ఇప్పుడు క్యాడర్‌లో ఎంతో ఆసక్తి ఏర్పడింది. అందుకు తగ్గట్లుగానే జనవరి 8న నిర్వహించే మోదీ, బాబు, పవన్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. విజయోత్సవ ర్యాలీలాగా జరిపేలా సన్నాహాలు చేస్తున్నారు.ప్రధాని 8న మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌కు చేరుకుంటారు. ఔఖఅ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుతో పాటు రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు.ఆర్నెళ్ల పాలనలో సాధించిన విజయాలపై వివరించేందుకు రెడీ అవుతున్నారు కూటమి నేతలు. సభకు లక్ష మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఆశీల్‌మెట్టలో గల సంపత్ వినాయక్ ఆలయం నుంచి సభా ప్రాంగణం వరకూ ఓపెన్‌టాప్ వాహనంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ రోడ్‌షోలో పాల్గొంటారు.ప్రధాని టూర్‌ను గ్రాండ్ సక్సెస్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది ఏపీ సర్కార్. ముగ్గురు మంత్రులతో పర్యవేక్షణ కమిటీని నియమించింది రాష్ట్ర ప్రభుత్వం. జన సమీకరణ బాధ్యతను స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలకు అప్పగించారు. అయితే రోడ్ షోలో ముగ్గురు నేతలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతుండటంతో..కూటమి పార్టీల క్యాడర్‌లో జోష్ కనిపిస్తోంది. అటు బీజేపీ క్యాడర్, లీడర్లు కూడా మోదీ టూర్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అటు పవన్ ఫ్యాన్స్ కూడా తమ నేత రాక కోసం వెయిట్ చేస్తున్నారు. కూటమి రథసారధిగా చంద్రబాబు ఇచ్చే స్పీచ్‌పై వైజాగ్ ప్రజల్లోకి ఆసక్తికర చర్చ జరుగుతోంది. అటు ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని.. స్టీల్ ప్లాంట్‌పై ఏదైనా ప్రకటన చేస్తారని భావిస్తున్నారు ప్రజలు. చూడాలి మరి మోదీ టూర్‌ను కూటమి నేతలు రేంజ్‌లో సక్సెస్ చేయబోతున్నారో.

### పిన్ టూ పిన్ ప్రోగ్రామ్ ఇదే

ఏపీలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈనెల 8న విశాఖ రానున్నారు. ఏపీ సీఎం గా చంద్రబాబు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. అటు తరువాత ఏపీకి రావడం ఇదే తొలిసారి. ఏపీలో ప్రధాని పర్యటనకు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారు అయ్యింది. లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించి శంకుస్థాపనలు చేయనున్నారు మోదీ. అలాగే నగరంలో రోడ్ షో కూడా ప్లాన్ చేశారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ జరగనుంది. ఏపీకి సంబంధించి ప్రధాని మోదీ కీలక ప్రకటనలు చేస్తారని అంచనాలు ఉన్నాయి. సాయంత్రం 4:15 గంటలకు విశాఖలోని ఐఎన్ఎస్ డేగాలో దిగుతారు. ఈ సందర్భంగా ప్రధానికి రాష్ట్ర గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఇతర ప్రముఖులు స్వాగతం పలుకుతారు. ఈ సందర్భంగా నేవీ నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరిస్తారు. అటు తరువాత అక్కడ నుంచి రోడ్ షో బహిరంగ సభ వేదికకు చేరుకోనున్నారు ప్రధాని మోదీ. ప్రధాని పర్యటనకు సంబంధించి ఇన్చార్జిగా మంత్రి నారా లోకేష్ వ్యవహరించనున్నారు.నగరంలోని ప్రధాన జంక్షన్ లను కలుపుతూ మోదీ పర్యటన కొనసాగనుంది. తాటి చెట్ల పాలెం జంక్షన్, సంపత్ వినాయక్ గుడి, దత్త ఐలాండ్ మీదుగా.. ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వరకు.. రోడ్డు షోలో పాల్గొంటారు ప్రధాని మోదీ. ఓపెన్ టాప్ వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ సాగుతారు. త్రీ టౌన్ జంక్షన్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానానికి చేరుకుంటారు.కాగా ఈ రోడ్డు షోకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఓపెన్ టాప్ వాహనంపై ప్రధాని మోదీ తో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సైతం పాల్గొనే అవకాశం ఉంది. సాయంత్రం 5:30 నుంచి 6:30 గంటల వరకు ప్రధాని సభా ప్రాంగణంలోనే ఉంటారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. సాయంత్రం 6:30 గంటలకు సభ ముగిసిన తరువాత రోడ్డు మార్గాన ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. కాగా ఇది పూర్తి అధికారిక పర్యటన.

## ఆ పథకానికి కేరాఫ్ అడ్రస్‌గా కుప్పం

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్ కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడం ఇదే తొలిసారి అని అన్నారు. పైలట్ ప్రాజెక్టు సీఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గాన్ని ఎంచుకుని ప్రారంభించామన్నారు. పీఎం సూర్యఘర్ (ఇంటిపై) ద్వారా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని చెప్పుకొచ్చారు. పీఎం కుసుమ్ ద్వారా వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ విద్యుత్‌ను అనుసంధానం చేయవచ్చన్నారు. అధికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను డిస్కంలకు అమ్ముకునే సౌలభ్యం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతీ ఇంటిని ఓ విద్యుదుత్పత్తి కేంద్రంగా మార్చే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుకు కేంద్రం 60 శాతం, ఏపీ ప్రభుత్వం 40 శాతం ఖర్చు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పీఎం సూర్యఘర్‌లో తాము చేరడం లేదంటూ జగన్ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని గుర్తుచేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి జగన్ పాలన ఒక గొడ్డలి పెట్టు అని వ్యాఖ్యలు చేశారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగానికి చంద్రబాబు నాయుడు పరిపాలన స్వర్ణయుగం అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.
కాగా.. కుప్పంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (సోమవారం) పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సూర్యఘర్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. సొంత నియోజకవర్గంలో కుప్పంలో ప్రయోగాత్మకంగా సూర్యఘర్‌ను లాంఛనంగా ప్రారంభించారు సీఎం. కుప్పం నియోజకవర్గంలో విద్యుత్తు కనెక్షన్లు కలిగిన 50వేల గృహాలకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకం అమల్లోకి వస్తే విద్యుదుత్పత్తి సంస్థలపై ఆధారపడకుండా స్వయం విద్యుత్ కేంద్రాలుగా ఇంటి పైకప్పును మార్చుకునే కొత్త సౌరవిద్యుదుత్పత్తి విప్లవం అమలులోనికి రానున్నదని అధికారులు చెబుతున్నారు. పీఎం సూర్యఘర్‌లో చేరి కిలో వాట్ నుంచి రెండు కిలోవాట్‌ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంలో కూడిన ప్యానళ్లను ఏర్పాటు చేస్తే.. రూ.18000 దాకా సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. 2 నుంచి 3 కిలోవాట్‌ల ప్యానళ్లకైతే రూ.30వేల దాకా సబ్సిడీ వస్తుంది. ఇక, 3 కిలోవాట్లు దాటితే రూ.78వేల సబ్సిడీ వస్తుంది. పీఎం సూర్యఘర్ పథకాన్ని పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది.

## కుప్పం.. ఇక స్వర్ణం..



-మొదటిపేజీ తరువాయి

అప్పుల కుప్పగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబుఅన్నారు. కష్టపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. హైదరాబాద్‌లో నాడు తాను చేసిన అభివద్ధి ఫలాలే ఇప్పుడు వస్తున్నాయని చెప్పారు. 2014-19 మధ్య ఏపీని అభివృద్ధి పథంలో నడిపించామని చెప్పారు. "అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు.
ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువ. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు చాలా స్పష్టంగా ఐదేళ్లకు నిర్దిష్టమైన ప్రణాళికలు రచించి దేశంలో ఎక్కడా జరగనంత అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్‌లో చేశాం. ఆ తర్వాత వచ్చిన వైసీపీ వల్ల నాలుగు శాతం అభివృద్ధి తగ్గిపోయింది. విజన్-2029కు సంబంధించి రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తామనే దానిపై నిర్దిష్టమైన టార్గెట్లు పెట్టుకున్నాం. నేను ఏదైనా లక్ష్యం పెట్టుకుంటే సాధించే వరకూ ఎక్కడా వెనకాడను. ఆంధ్రప్రదేశ్ స్వర్ణ కమ్యూనిటీస్ డెవలప్మెంట్ ఏ విధంగా చేయాలనే దానిపైనా విజన్ చేశాం. పేదవాళ్లు అనుకున్నంత ప్రగతిని సాధించలేకపోయారు. అందుకే ఈ కొత్త విజన్ పెట్టుకున్నామని" చెప్పారు.

## ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. ఇక రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది. ముసాయిదా ఓటర్ల జాబితాను గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ఏపీ ఎన్నికల సంఘం ప్రకటించింది. ముసాయిదా జాబితాపై అదే ఏడాది నవంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. వచ్చిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి సవరించిన తుది ఓటర్ల జాబితాను ఇవాళ ప్రకటించింది.

## పేషీల్లో టెన్షన్.. టెన్షన్

-మొదటిపేజీ తరువాయి

జరుగుతోంది. ఇందులో భాగంగానే వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, హెూం మంత్రి వంగలపూడి అనిత పేషీల్లో మితిమీరిన ఆరోపణలు రావడంతో ఇప్పటికే హెూం మంత్రి అనిత ప్రైవేట్ పీఏను తొలగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో తప్పని పరిస్థితుల్లో హెూం మంత్రి తన ప్రైవేట్ పీఎను తొలగించాల్సి వచ్చింది. మున్ముందు నేరుగా లోకేష్ జోక్యం చేసుకొని అవినీతికి పాల్పడే సిబ్బందిపై వేటు వేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతోఏపీ సెక్రటేరియట్ మంత్రుల పేషీల్లో టెన్షన్ మొదలైంది.?మంత్రుల వ్యక్తిగత సిబ్బందిపై ఇంటలిజెన్స్ నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. ఎప్పుడు ఏం జరుగుతుందో అనే టెన్షల్ లో కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మంత్రుల పనితీరుపై ప్రోగ్రెస్ కార్డ్ తయారు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ప్రకటించారు. ప్రోగ్రెస్ కార్డు ఆధారంగా భవిష్యత్తులో మంత్రులను కొనసాగించాలా లేదా పని తీరు సరిగా లేని వారిని తొలగించాలా అనే విషయమై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే సీఎం చంద్రబాబు కొందరు మంత్రులను ప్రత్యేకంగా పిలిపించుకొని పనితీరు మెరుగుపరుచుకోవాలని లేదంటే వేటు తప్పదని ఇటీవల ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ఓ మంత్రిని, రాయసీమ జిల్లాలకు చెందిన ఓ మంత్రిని, గుంటూరు జిల్లాకు చెందిన ఓ మంత్రిని హెచ్చరించినట్లు సమాచారం. ఒక వైపు సిబ్బంది అవినీతి, మరో వైపు మంత్రుల పనితీరు సరిగా లేనివారిపై ఎప్పుడు ఎలాంటి చర్యలు తీసుకుంటారోననే భయం కొందరి మంత్రుల్లో కొట్టుమిట్టాడుతోంది. అయితే పనులపై పేషీలకు వచ్చే ప్రజలను మర్యాద ఇచ్చి న్యాయం చేసేలా చర్యలు తీసుకోని ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా నడుచుకోవాలని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నా కొందరు ఆయన మాటను ఖాతరు చేయడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

## సంపాదకీయం

# భారత్‌లో సహజీవన సంసారాలు

నేటి భారత యువతలో కూడా సహజీవన సంస్కృతి పెరుగుతున్నట్లు, యువతలో దాని పట్ల సానుకూల భావాలు చిగురిస్తున్నట్లు తెలుస్తున్నది. సహజీవన విధానం భారత్‌లో చట్ట వ్యతిరేకం కానప్పటికీ, సామాజిక అంగీకారం లేకపోవడం, సహజీవన పద్ధతిని దురాచారంగా కూడా పరగణించడం జరుగుతుంది. భారత్‌లో సహజీవనం చేస్తున్న జంటను చులకనగా చూడడం, వివక్ష చూపడం, సామాజిక వ్యతిరేకతను ఎదుర్కోవడం కొనసాగుతోంది. భారతంలో మూడు ముళ్లు పడక ముందే 18 ఏళ్లు పైబడిన జంట అంగీకారంతో సహజీవన సంసారాలకు సంబంధించిన నిర్దిష్టమైన చట్టాలు కూడా లేకపోవడం విశేషం. 'ఏక పత్ని వ్రతం'తో పాటు 'ఏక పతి వ్రతం' పునాదుల మీద పెరిగిన భారతీయ పౌర సమాజం సహజీవన సంసారాలను తీవ్రంగా వ్యతిరేకించడం చూస్తున్నాం. ఆధునిక డిజిటల్ యుగపు భారత యువతలో రోజు రోజుకు, ముఖ్యంగా మహానగరాల్లో సహజీవన సంసారాలు పెరుగుతున్నాయని, సగానికి పైగా యువత వీటిని అంగీకరిస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లోని ముంబాయి మహానగరం సహజీవన సంసారాలకు కేంద్రంగా నిలుస్తున్నది. సహజీవనానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదా అనుమతులు అవసరం లేదని, విడిపోవు సందర్భాల్లో విడాకులు తీసుకోవడం లాంటి ప్రస్తావన ఉండదని తెలుసుకోవాలి. సహజీవనం చేసిన యువ జంటలు అధిక శాతం వరకు వివాహాలు కూడా చేసుకున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. భారత మహానగరాల్లో 50 శాతం వరకు యువత సహజీవన బాటన నడుస్తున్నారని తెలుస్తున్నది. విరాట్ కోహ్లీ–అనుష్క శర్మ, అమీర్ ఖాన్–కిరణ్ రావ్, సైఫ్ అలీ ఖాన్–కరీనా కపూర్, జాన్ అబ్రహమ్–బిపాసా బసు, బోను కపూర్–శ్రీదేవి లాంటి పలువురు బాలీవుడ్ జంటలు సహజీవనం చేసిన తర్వాతనే వివాహం చేసుకున్నారని మనకు తెలుసు. దినదినం సహజీవన సంబంధాలు పెరగడం, నేటి పౌర సమాజం కూడా నెమ్మదిగానైనా వాటిని అంగీకరించడం జరుగుతున్నది. నేటి డిజిటల్ యువత పెళ్లికి ముందే సహజీవన సంసారాలకు మొగ్గు చూపడానికి ప్రధాన కారణాలుగా వారి మధ్య అభిరుచుల ఏకీకరణ స్పష్టత, ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే వివాహం చేసుకోవడానికి నిర్ణయం తీసుకోవడం, ఇద్దరి మనోభావాలను అర్థం చేసుకోవడం, ఆర్థిక సమస్యలను అధిగమించడం, భావోద్వేగ సమతుల్యతల సాధన, గృహ సంబంధ పనులను పంచుకోవడం, పెళ్లి చేసుకోకుండానే శారీరక మానసిక అనుభవాలను స్వంతం చేసుకోవడం, వివాహం చేసుకోవడానికి ఇష్టపడని యువత సహజీవన పద్దతులను ఆచరణలో పెట్టడం, పిల్లల్ని కనడం/పెంచడం భారం అనుకునే యువత, లైంగిక వాంఛలను మాత్రమే తీర్చుకోవడం, పెళ్లికి పూర్వం ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ప్రేమతో సహజీవనం చేసి పెళ్లితో ముగింపు పలకడం లాంటి పలు అంశాలను పేర్కొనవచ్చు. భారత రాజ్యాంగ ఆర్టికిల్ 21 ప్రకారం పౌరులకు స్వేచ్ఛగా జీవించే హక్కుతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛ కూడా కల్పించబడిందని, దీని ప్రకారం సహజీవనం నేరంగా పరిగణించబడదని సుప్రీమ్ కోర్టు కూడా పేర్కొనడం విశేషం. అదే విధంగా 2005 గృహ హింస చట్టం ప్రకారం కూడా సహజీవన సంబంధాలను "గృహ సంబంధాలుగానే (డొమెస్టిక్ రిలేషన్‌షిప్)" చూడాలని నిర్ణయించింది. చట్ట పరిధిలో సహజీవనం చేసిన యువతి కూడా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో భరణం లేదా మెయిన్‌టెనెన్స్ పొందే హక్కు కూడా ఉంటుందని తెలుపుతున్నది. సహజీవనం చేసిన జంటకు జన్మించిన సంతానానికి ఆస్తి హక్కులు సంక్రమిస్తాయని తెలుస్తున్నది. సహజీవనం చేస్తున్న జంటను వారి తల్లితండ్రులు కూడా విడదీయలేరని చట్టం పేర్కొంటున్నది. సహజీవనం చేసిన జంటకు చట్టం ఎలాంటి రక్షణ కల్పించకపోవడంతో వివాహిత యువతులకు కల్పించిన చట్ట రక్షణలు వీరికి వర్తించవు. సహజీవన జంట మధ్య విభేదాలు వచ్చినపుడు వెంటనే వారు విడిపోయి తమ తమ జీవితాలను కొనసాగించే వెసులుబాటు మాత్రం ఉన్నది. దీర్ఘకాలం పాటు సహజీవనం చేయడం, పౌర సమాజంలో ఆ జంట కలిసి తిరగడం, ఇద్దరికీ 18 ఏండ్లకు పైగా వయస్సు ఉండడం, పెళ్లి అయిన జంట వలె లైంగిక సంబంధాలను కలిగి ఉండడం, ఇద్దరి ఆదాయాలను కలిపి ఖర్చు చేయడం, గృహ సంబంధ పనుల్లో పరస్పరం సహాయం చేసుకోవడం, ఇద్దరు తమ హక్కులు బాధ్యతలను పంచుకోవడం, సంతానాన్ని కనడం లాంటి ప్రత్యేక సందర్భాల్లో సహజీవనాన్ని కూడా వివాహం జరిగినట్లుగానే భావించాలని పేర్కొనడం జరుగుతోంది. 18 ఏండ్లు దాటిన ఒక యువతి, ఒక యువకుడు పెళ్లికి ముందు ఒక అంగీకారానికి వచ్చి ఒకే ఇంట్లో కలిసి జీవించడం, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి దీర్ఘకాలం పాటు జంటగా జీవించడాన్ని 'సహజీవనం లేదా లివ్–ఇన్ రిలేషన్‌షిప్' అని పిలుస్తాం. సహజీవనంలో ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకొని ఇష్టపడిన తర్వాత పెళ్లి కూడా చేసుకోవడం జరుగుతుంది లేదా ఇద్దరి అలవాట్లు/అభిరుచులు/ఆచారాలు/జీవనశైలి/ఆలోచనలు కలువవని నిర్ణయించుకున్నపుడు ఆ సహజీవన జంట విడిపోయి స్వేచ్ఛగా బతకడానికి నిర్ణయించుకుంటారు. సహజీవన సంసారాల్లో యువ జంట లైంగిక సంబంధాలను కూడా కొనసాగించవచ్చు. డేటింగ్ అనే ఆచారం 1 – 3 మాసాల స్వల్పకాలం పాటు ఇద్దరు కలిసి తిరగడం, వేరు వేరు ఇండ్లల్లో జీవిస్తున్నప్పటికీ కలిసి తిరుగుతూ అన్ని రకాలుగా ఒకరినొకరు అర్థం చేసుకునే ప్రయత్నంగా భావించాలి. ఒక ఆహార పదార్థాన్ని ఎలా ఉందో రుచి చూసినట్లు, ఇద్దరి మధ్య సంబంధాన్ని కూడా డేటింగ్‌తో కొద్ది సమయంలోనే తెలుసుకోవడం జరుగుతుంది. డేటింగ్‌లో జంట లైంగిక సంబంధాలను తప్పనిసరిగా పెట్టుకోవాలనే నియమం లేకపోయినప్పటికీ అదే ప్రధాన అంశంగా కూడా తీసుకోబడుతున్నది. డేటింగ్ సంబంధాన్ని సీరియస్‌గా కూడా తీసుకోవలసిన పని లేదు. అది ఒక తేలికైన స్వల్పకాలిక సంబంధం కూడా అయి ఉండవచ్చు. ఇద్దరిలో ఒకరు యువతి, మరొకరు యువకుడు కావచ్చు లేదా ఒకే లింగానికి చెందిన జంట కూడా డేటింగ్ చేయవచ్చు. జంట ఒక మంచి స్నేహితులుగా కలిసి తిరగడాన్ని కూడా డేటింగ్‌గా భావించవచ్చు. డేటింగ్ చేసిన జంట కొంతకాలం తర్వాత సహజీవనం లేదా వివాహ మండపానికి కూడా దారి తీయవచ్చు.ప్రేమ వివాహాలు అన్ని కొనసాగడం లేదని, పెద్దలు కుదుర్చు వివాహాలు కూడా విడాకుల వరకు వస్తున్నాయని గమనించి, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ, పెళ్లంటే ఒక జంట మాత్రమే ఒక్కటి కావడం కాదని, రెండు కుటుంబాల కలయికగా వివాహాన్ని చూస్తున్న పౌర సమాజంలో జీవిస్తున్నామని తెలుసుకుంటూ నేటి యువత పాశ్చాత్య పోకడలను గుడ్డిగా అనుకరించకుండా తమ జీవితాలకు పెళ్లితో చక్కటి శాంతియుత కుటుంబ నిర్మాణ పరిష్కారం ఇవ్వాలని కోరుకుందాం. ప్రేమించిన వ్యక్తిని నేరుగా వివాహం చేసుకోవడం ఉత్తమమని, సహజీవన సంసారం మాత్రం చక్కటి పరిష్కారం కాదని తెలుసుకుందాం. నేటి యువత సీతారాములను ఆదర్శ జంటగా తీసుకోవాలని, అందమైన జీవిత భాగస్వామికి అందరి సమక్షంలో మూడు ముళ్ళు వేయాలని ఆశిద్దాం.

# ప్రత్యేక చట్టాలకు దూరంగా ఆదివాసీలు



దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్ట్, 2021 ప్రకారం, భారతదేశం లోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలను కలిగి ఉంది. దేశ జనాభాలో 8.6% మంది షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) ఉన్నారు. వారిలో ఎక్కువ మంది 'కొండలు మరియు అడవులు' తెగలుగా వర్గీకరించ బడ్డారు. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి, వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతో పాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేక నిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే, ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలా తక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తి చూపింది. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో గత కేసిఆర్ ప్రభుత్వం వీరి స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించింది. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంది కూడా. పోడు చేసుకుంటున్న ఆదివాసీలపై, పోడు భూముల్లో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడం, దాడులు చేయడం, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, తమ గుడిసెలు తొలగించవద్దంటూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అక్కడక్కడా చోటు చేసుకుంటు న్నాయి. 1/70, పీసా, అటవి హక్కుల చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో భూ దురాక్రమణపై కమిటీ వేయాలని,ఏజెన్సీ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా కలిపి స్వయం పాలన కల్పించాలని, ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీలకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఒనెం.3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తూ, గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యంగా, అత్యవసరంగా చేయాల్సి ఉంది.

# జైపూర్ కృత్రిమ కాలు సృష్టికర్త సేథీ

తెలుగు చలన చిత్ర రంగంలో ఒక మరుపురాని అద్భుత చిత్రరాజం మయూరి. ఆ రోజుల్లో ఆ సినిమా ఒక సంచలనం. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, 1985లో విడుదల చేసిన చిత్రం. నర్తకియైన సుధా చంద్రన్ నిజ జీవితం ఆధారంగా సహజత్వం ఉట్టిపడేలా తీసిన చిత్రం. ప్రమాదం కారణంగా ఒక కాలు కోల్పోయిన స్థితిలో, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా కృత్రిమ కాలు అమర్చుకుని, కష్ట పడి సాధన చేసి, కృత్రిమ కాలు తోనే నాట్య ప్రదర్శనలు ఇచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన నాట్య మయూరి జీవితమే ఆ సినిమా కథ నేపథ్యం. ఆ నర్తకే సుధా చంద్రన్. ఆమె జీవిత నేపద్యమే మయూరి సినిమా కథా వస్తువు. ఆ సినిమాలో మయూరి పాత్ర పోషించింది స్వయాన సుధా చంద్రన్ కావడమే విశేషం. సుధా చంద్రన్ జైపూర్ వెళ్ళి కృత్రిమ కాలును అమర్చు కోవడాన్ని మయూరి సినిమాలో చూస్తాం. ఆ కృత్రిమ పాదం, కాలు రూపకర్త ఎవరో చాలా మందికి తెలియదు. ఆయనే... కాళ్ళు కోల్పోయిన ఎందరికో, కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన, దేశం గర్వించ దగిన ప్రముఖ శస్త్ర వైద్యుడు పి.కె.సేథీగా పేరెన్నిక గన్న ప్రమోద్ కరణ్ సేథీ. ప్రమోద్ కరణ్ సేథీ (నవంబర్ 28, 1927 – జనవరి 7, 2007) భారతీయ శస్త్ర వైద్యుడు, జైపూర్ కృత్రిమ పాదం (జైపూర్ ఫుట్) సృష్టికర్త. 1927, నవంబర్ 28 న ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు. కాళ్ళు కోల్పోయిన అనేక మందికి కృత్రిమ కాలు అమర్చి ఎందరికో నడక నేర్పిన సేథీ గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు కా బడి, ప్రశంసాపత్రం అందుకున్నాడు. 1981లో సామా జిక సేవా రంగంలో ఆసియా లోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా అయన పొందాడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిం చి పద్మశ్రీ పురస్కారంతో సత్కరిం చింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, విధి వంచితులై, ఎన్నో రకాలుగా కాళ్ళు కోల్పోయిన వారికి, ఎందరో సైనికు లకు, దాడుల్లో గాయపడిన అమా యకులకు ఇలా ఎందరికో, అంగ వైకల్యం కలుగ కుండా, తిరిగి నడక నేర్పాడు, జీవితాలలో వెలుగు ప్రసాదించాడు సేథీ. ఎముకల వైద్య నిపుణుడైన సేథీ 1969లో పరిచితుడైన, నిరక్ష్యరా స్యుడైన చేతివృత్తి నిపుణుడు రామచంద్ర శర్మతో కలిసి జైపూర్ పాదాన్ని తయారు చేశాడు. కొత్త ఆవిష్కరణకు తెర లేపాడు. అంతకు ముందు, జైపూర్ పాదం తయారు చేయడానికి ముందు కృత్రిమ కాలు అమర్చు కోవాలంటే ఖర్చు ఎక్కువగా అయ్యేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సేథీ... రబ్బరు, చెక్క, అల్యూమినియంతో కృత్రిమ పాదం తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు అందు బాటులో ఉండేలా కృషి చేశాడు. 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్న వారు చాలా తక్కువే. అఫ్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమ ర్చింది. కార్గిల్ యుద్ధంలో కాళ్ళు కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ పాదాలనే అమర్చు కున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొన్న విషయం తెలిసిందే. ప్రమోద్ కరణ్ సేథీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించగా, అత్య ధికులకు కృత్రిమ అవయవం అమర్చినందులకు సేథీ పేరును గిన్నిస్ బుక్ లో రికార్డు చేశారు. ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా సేథీని వరించింది. డాక్టర్ బిసి రాయ్ అవార్డు ప్రముఖ వైద్య ఉపాధ్యాయుడిగా, 1979, పద్మశ్రీ – ప్రభుత్వం ఆఫ్ ఇండియా 1981, మాగ్సేసే అవార్డు – మనీలా, 1981, సైంటిఫిక్ అచీవ్‌మెంట్ కోసం గిన్నిస్ అవార్డు, 1982. (రాజస్థాన్ విశ్వ విద్యా లయం) 1982, అత్యుత్తమ వైద్య పరిశోధనలకు ఆర్.డి.బిర్లా అవార్డు,1984, నాడ్ జాన్సెన్ లెక్చర్ అండ్ మెడల్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ప్రోస్తేటిక్స్ అండ్ ఆర్థోయిటిక్స్, కోబ్, జపాన్ 1989, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డు ఆఫ్ ది ఇమినెంట్ మెడికల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ న్యూ ఢిల్లీ 1989, డాక్టర్ బి. ముఖోపాధ్యాయ ఓరేషన్ ఆర్థో పెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ – బరోడా 1998, గౌరవ ఫెలోషిప్, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 1999, ప్రపంచ అండర్స్టాండింగ్ మరియు శాంతికి రోటరీ అంతర్జాతీయ అవార్డు శాన్ ఆంటోనియో, యుఎస్ఎ 2001, 20 వ శతాబ్దంలో అత్యుత్తమ పరిశోధనా శాస్త్రవేత్తకు అవార్డు – ఆర్థోపెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ – పాట్నా 2002, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియా – 2004, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసి యేషన్, డిసెంబర్ 2004 తదితర ఎన్నో అవార్డులను ఆయనను వరించాయి. కాళ్ళు కోల్పోయిన ఎందరికో కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన సేథీ 2007, జనవరి 7 న జైపూర్‌లో మరణించారు.

# చట్టసభల్లో అరుదైన నేత పాపిరెడ్డి



అవిభక్త ఆంధ్రప్రదేశ్ సీనియర్ రాజకీయ నాయకులు బెజవాడ పాపిరెడ్డి జయంతి, వర్ధంతి రెండు రోజుల తేడాతో వస్తాయి. అన్ని చట్టసభల్లో సభ్యుడిగా ఎంపికై రికార్డు సృష్టించిన నేతగా బెజవాడ బాపిరెడ్డి చరిత్ర పుటల కెక్కారు. రాజకీయాలకు చిరునామాగా, మచ్చలేని నేతగా పాపిరెడ్డి గుర్తింపు పొందారు. విలువలకు మారు పేరుగా నిలిచారు. తెలుగు దేశం స్థాపనా సమయంలో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు పార్టీ గుర్తుగా సైకిల్ ను సూచించింది పాపిరెడ్డి కావడం గమనార్హం. బెజవాడ పాపిరెడ్డి 1927, జనవరి 5 న నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి, శాసనసభ, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై వివిధ చట్ట సభ లలో పనిచేసిన అనుభవం గడించారు. 1958 నుంచి 1962 వరకు శాసనమండలి సభ్యుడిగా, 1967 నుంచి 1972 వరకు అల్లూరు శాసనసభ్యుడిగా, 1972 నుంచి 1978 వరకు రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఈ మూడింటిలో కూడా ఆయన ఇండిపెండెంట్‌గానే గెలవడం విశేషం. 1969–72లో బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ బాధ్యునిగా, 1976–77లో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ, 1977–78 పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా పని చేశారు. 1983–84 లో ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ చైర్మన్ గా ఉన్నారు. ఆదినుండి జాతీయ కాంగ్రెస్ వ్యతిరేక నేతగా రాజకీయాల్లో మన గలిగిన పాపిరెడ్డి, తెలుగు దేశం ఆవిర్భావంతో ఎన్టీఆర్ ఆహ్వానం మేరకు 1983లో ఆ పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీని ప్రారంభించే సమయానికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక రాజకీయాల్లో రాటు తేలిన నాయకునిగా కొనసాగుతున్న బెజ వాడ పాపిరెడ్డి గురించి తెలుసు కుని, ఆయన అనుభవాన్ని, అవసరాన్ని గుర్తించి, ఎన్టీఆర్, బెజవాడ పాపిరెడ్డిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి, సముచిత గౌరవంగా పార్టీ ఉపాధ్యక్ష పదవిని అప్పగించారు. ఎన్టీ రామారావు రాజకీయ పార్టీ స్థాపించిన తర్వాత తొలిసారిగా 1983 ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో ఎన్నికల గుర్తు కోసం ఆలోచిస్తున్న సమయంలో పాపిరెడ్డి సైకిల్ ను ఎన్నికల గుర్తుగా పెట్టాలని సూచించారు. 1967లో ఆయన అల్లూరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థి గా సైకిల్ గుర్తు'పై విజయం సాధించిన నేపథ్యంలో పాపిరెడ్డి సెంటిమెంట్ ను అనుసరించి ఈ సూచన చేయగా, ఎన్టీ రామారావు పాపిరెడ్డి సూచనను వెంటనే ఆమోదించి సైకిల్ ను తెలుగు దేశం పార్టీ ఎన్నికల గుర్తుగా ప్రకటించారు. ఆయన 1983 నుంచి 1985 వరకు తెలుగుదేశం ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. 1983లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రథమంగా రాజ కీయ పార్టీ పక్షాన అల్లూరు నుంచి శాసనసభకు పోటీ చేసి గెలు పొందారు. పాపిరెడ్డి పార్టీ ఆదేశాను సారం 1984లో ఒంగోలు లోక్‌సభ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నెల్లూరు జిల్లాలో సంగం ఆనకట్ట నుండి కావలి ప్రాంతానికి సాగు, తాగు నీటిని తీసుకు వెళ్లి, కావలి కాలువకు బెజవాడ పాపిరెడ్డి పేరు పెట్టడం ద్వారా ఆయనకు సముచిత గౌరవం కల్పించారు. బెజవాడ పాపిరెడ్డి అస్వస్థత కారణంగా 75 ఏట 2002, జనవరి 7 న హైదరాబాదులో మరణించారు.

# హైందవ శంఖారావం విజయవంతం చేసిన నియోజక వర్గ హిందువులందరికి కృతజ్ఞతలు..





**లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు..**

**కొత్తూరు జనవరి06, ప్రజా జ్యోతి న్యూస్** విశ్వ హిందూ పరిషత్ హైందవ శంఖారావం కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాల్గొని భారీ బహిరంగ సభ లో రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసనంద సరస్వతినీ,రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు మరియు ఎంపీ దగ్గుపాటి పురంధేశ్వరి ని, ఎంపి జి వి ఎల్ నరసింహం,బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సి పి వి ఎన్ మాధవరావు, ఆర్ ఎస్ ఎస్ సత్యన్నారాయణ రాజు,మధుకర్నీ మర్యాదపూర్వంగా కలవడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో మీడియాతో లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజక వర్గంలో హిందూ బంధువులందరూ హాజరయ్యారని, అలాగే దేశంలో ముందు ముందు హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి హిందూ హక్కులను పొందడానికి కృషి చెయ్యాలని అలాగే యిటువంటి గొప్ప కార్యక్రమంలో తన వంతు కృషి తాను చేస్తానని తెలిపారు.త్వరలో గ్రామాల్లో కూడా కమిటిలు వెయ్యడం జరుగుతుందని అన్నారు. అలాగే లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు ఈ కార్యక్రమంలో హాజరై విజయవంతం చేసిన పాతపట్నం నియోజక వర్గం హిందూ బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు లోతుగెడ్డ లక్ష్మి నారాయణ నాయుడు, కొయిలాపు సంజీవరావు, డాక్టర్ సలాన శరత్ కుమార్ ,గేదల మన్మదరావు, లోతుగెడ్డ శ్రీరాం దూతం, కలమట శ్రీరాములు, పొగిరి రవి, చోడవరపు రామనుజం,ఇసై ప్రశాంత్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు..

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజిఆర్





**డొక్కా సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు**

పాతపట్నం నియోజకవర్గంలో కొత్తూరు మండలంలో నివగాం, కొత్తూరు ,హిరమండల మండల కేంద్రంలలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. అనంతరం పిల్లల్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని సమానత్వం విద్యార్థి దశ నుంచే ప్రారంభం కావాలని కోరారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి,ఆహారం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడద్దని,విద్యార్థులకు మంచి రుచి శుచికరమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని అలాగే విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకులు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం సేవకు పట్టణ ప్రముఖులు దేవి దేవేంద్రప్ప పుణ్య దంపతులు లక్షల 5.01.116 రూపాయలు

**గుంతకల్లు జనవరి 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి లిఆనందరాజు):** కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ మహా విష్ణువు మహాలక్ష్మి కొనవైన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఆహ్వాన పత్రికలను పెట్రోల్ బంకు పట్టణ ప్రముఖులైన దేవి దేవేంద్రప్ప దంపతులకు ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు ఆహ్వాన పత్రికను ఇవ్వడం జరిగినది. అనంతరం దేవేంద్రప్ప మాట్లాడుతూ నీవు చేస్తున్న దైవ పుణ్యకార్యంలో మేము కూడా భాగస్వామి కావాలని ఆ స్వామి అమ్మవారి అనుగ్రహంతో నేను నా వంతు దేవస్థానానికి ఒక మంచి సేవ చేయాలని అనుకుంటున్నాను అందుకు గాను ఈరోజు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాశ్వత ధూప దీప సేవకు 5 లక్షల వెయ్యినూట 16 రూపాయలు(5'00.1116 ) ఇవ్వడం జరిగినది. అనంతరం తలారి పరుశు రాముడు మాట్లాడుతూ ఈరోజు దేవస్థానం లో అందరిని భాగస్వాములు చేయాలని మంచి సంకల్పం తో స్వామి అమ్మవారి శాశ్వత నిత్య నైవేద్య దీప దూప సేవలకు పూజలకు ఆలయ ట్రస్ట్ శ్రీవారి నిధికి మహారాజ పోషకులు 5.01116 రూపాయలు రాజ పోషకులు 2.01.116 రూపాయలు పోషకులు 1,01.116 రూపాయలు ఏర్పాటు చేయడం జరిగినది.అందులో భాగంగా సోమవారం స్వామి అమ్మవారి సేవకు దేవి దేవేంద్రప్ప పుణ్య దంపతులు 5.01.116 /రు ముందుకు వచ్చినందుకు వారికి ఆలయ



కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ రాతి దేవస్థానంలో(అన్నప్రసాద వితరణ)లో అన్నదాన ఆశ్రమంలో భక్తులు ప్రజలు మంచి మనసున్న అందరూ సహృదయంతో భాగస్వాము లు కావాలని ఇది అందరి దేవస్థానం అని తెలియజేయ డం జరిగింది.అర్చకులు చెన్నకేశవ స్వామి ఆశీర్వచనం మంత్రాత్సవంతో స్వామివారి వస్త్రం సన్మానించడం జరిగినది. రవికుమార్ మురళి ఓం శాంతి ప్రసాద్ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారమే మా లక్ష్యం

**అవినీతికి ఆస్కారం లేకుండా చర్యలు చేపడతాం.**

**సుడా గ్రీవెన్స్ సెల్ కు 27 వినతులు స్వీకరణ.**

**మెలియాపుట్టి ప్రజా జ్యోతి జనవరి 06:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గల ప్రజల సమస్యల పరిష్కారమే సుడా ధ్యేయమని సుడ చైర్మన్ కొరికాన రవికుమార్ అన్నారు.

శ్రీకాకుళం నగరంలో సుడా కార్యాలయం పరిధిలో సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేరుగా సుడా చైర్మన్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కక్షి దారులతో చైర్మన్ మాట్లాడుతూ... జిల్లావ్యాప్తంగా లేఅవుట్లు అభివృద్ధి చేసేందుకు తద్వారా ఆదాయ వనరులు పెంచేందుకు తన సహకారం అందిస్తానన్నారు. ఎక్కడ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు ప్లాన్లు, అందిస్తామన్నారు. ఎక్కడైనా డబ్బులు ఇస్తే గాని పని చేయమని అధికారులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు శరవేగంగా అడుగులు వేస్తామని చెప్పారు. గ్రీవెన్స్ సెల్ పలుమార్లు నిర్వహిస్తామని ఈ



అవకాశాన్ని జిల్లాల ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుడా అధికారులు జేపీవో శాస్త్రి, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో లైబ్రరీ రూం,కంప్యూటర్ రూం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంజిఆర్..



**కొత్తూరు జనవరి06, ప్రజా జ్యోతి న్యూస్..** 41.60/- లక్షల రూపాయల అంచినా వ్యయంతో మంజూరైన భవనాలు.. పాతపట్నం నియోజవర్గం కొత్తూరు మండలంలో , కేజిబివి స్కూల్ లో లైబ్రరీ, కంప్యూటర్ , రూములును శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.కార్యక్రమంలో అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 68 వ నియోజకవర్గ బాల బాలికల క్రీడా పోటిలను క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.





**కొత్తూరు,జనవరి06, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో గల నివగాం గ్రామ హై స్కూల్లో 68 వ పాతపట్నం నియోజకవర్గం 14-17 సం"ల బాల బాలికల ఇంటర్ స్కూల్ అథ్లెటిక్స్ అసోసియేషన్ గ్రిగ్స్ క్రీడా పోటీలకు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా హాజరైన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు హాజరై అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు నియోజకవర్గంలో వున్న ఐదు మండలాల స్కూల్ డ్రిల్ మాస్టర్స్ మరియు క్రీడా కారులు కార్యకర్తలు పాల్గున్నారు.

## శిధిలా వ్యవస్థలో ఉన్న హాస్టళ్లకు నూతన భవనాలు ఏర్పాటు చెయ్యాలి ఏఐఎస్ఎఫ్



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ పట్టణంలో నీ ఆర్డిఓ కార్యాలయం లో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ ఆర్డీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, వినోద్, వెంకట్ నాయక్ ,మాట్లాడుతూ గుంతకల్లు మండలం పాత కొత్త చెరువు గ్రామంలో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్ అదేవిధంగా గుత్తి పట్టణంలో ఉన్నటువంటి కోటా హాస్టల్ కు కొత్త భవనం ఇవ్వాలి నీ ఈ రెండు హాస్టల్లు దాదాపు 40-45 సంవత్సరాలు కట్టినటువంటి నిర్మాణం ఈ హాస్టల్లో పెచ్చులు ఊడి ఇప్పుడు విద్యార్థుల మీద పడిపోవడానికి సిద్ధగా ఉన్నాయి ఒకసారి అధికారులు పరిశీలన చేసి ఈ రెండు హాస్టళ్లకు నూతన భవనాలు వచ్చే విధంగా చూడాలని కోరుతూ అదేవిధంగా గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ఉర్దూ జూనియర్ కళాశాల ను 2025..2026 సంవత్సరనికి నూతన అడ్మిషన్లను ప్రారంభించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రోహిత్ ,శివమణి పట్టణ సహాయ కార్యదర్శి సమీర్, పట్టణ నాయకులు జయరాం ముత్యానంద ,భాస్కర్ ,సూరి పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గొర్లె సూర్యారావు



**పొందూరు , జనవరి 6 :** పొందూరు పట్టణానికి చెందిన గొర్లె సూర్యారావు ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు. వీరి ఎన్నికకు సహకారం అందించిన ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు , ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు గేదెల రమణ మూర్తి ,ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ ప్రధాన కార్యదర్శి దాసరి నారాయణమ్మ తో పాటు రాష్ట్ర కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గొర్లె సూర్యారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎరుకల జాతి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈయన ఎంపిక పట్ల వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు,వైసిపి నాయకులు ,పలు స్వచ్ఛంద సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు

# ఇంటికో వ్యాపారవేత్తే కూటమి ప్రభుత్వ లక్ష్యం







**సీ ఎం 2047 విజన్ ఇదే**

**భవిష్యత్‌లో శ్రీకాకుళం నియోజకవర్గానికి రూ.100 కోట్లతో డ్వాక్రా రుణాలు : ఎమ్మెల్యే శంకర్**

**జిల్లా కేంద్రంలో డ్వాక్రా బజారు ప్రారంభం**

శ్రీకాకుళంలో ఇంటికో వ్యాపారవేత్తను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు 2047 విజన్ సిద్ధం చేశారని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సోమవారం నాడు ఏడురోడ్ల కూడలి జంక్షన్‌లో డ్వాక్రా బజారును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి యజమానిగా ఉన్న భర్త వ్యవసనాలకు అలవాటు పడితే ఆ కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయిన పరిస్థితులను చంద్రబాబునాయుడు చూశారన్నారు. ఆ పరిస్థితుల నుంచి ఆ కుటుంబాలను రక్షించాలంటే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని తలచి చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. నాటి ఆ ఆలోచనే నేడు ఓ కుటుంబానికి ఆర్థికవేత్తగా మహిళలందరూ ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. లక్షలాది రూపాయలు రుణం పొంది మహిళలు కుటుంబాలను ఆర్థిక బలోపేతం చేస్తున్నారని వివరించారు. నాడు చంద్రబాబునాయుడు 2020 విజన్ ప్రవేశపెట్టినప్పుడు కొందరు హేళన చేశారని, కానీ నేడు ఇంటికో సాఫ్ట్‌వేర్ ఉన్నారని చెప్పారు. ఆనాడు హైటెక్ సిటీ నిర్మిస్తున్న సమయంలో కొండల్లో కట్టేశారని కొందరు నవ్వారని నేడు అది ఎంతమందికి ఉపాధిని ఇస్తోందో మీరే చూస్తున్నారు కదా అని అన్నారు. 2047 విజనరీ డాక్యుమెంటరీని ప్రారంభించి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే చంద్రబాబు ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పుడు మహిళలే శక్తి వంతులని, ఏ ప్రభుత్వం వచ్చినా డ్వాక్రా సంఘాల మహిళలకు అదనపు పథకాలు ప్రకటిస్తుందే తప్ప ఆ పథకాన్ని ఎత్తివేయాలనే ఆలోచన కూడా చేయడం లేదంటే చంద్రబాబునాయుడు మహిళలకు అందించిన సహకారం అటువంటిదని చెప్పారు. ప్రతీ ఒక్క కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త రావాలంటే మనం చంద్రబాబునాయుడుపై నమ్మకంతో తోడ్పాటును అందించాలని కోరారు. భవిష్యత్‌లో శ్రీకాకుళం నియోజకవర్గంలో రూ.100 కోట్ల డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేస్తామని హామీనిచ్చారు.

డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సిక్కోలు డ్వాక్రా బజార్‌ను ఏర్పాటు చేశారు. ఈ డ్వాక్రా బజారు ఈ నెల 6 నుంచి 11 వరకు కొనసాగుతుందని తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ డ్వాక్రా బజార్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. మహిళా స్వయం సేవా బృందాలు తయారుచేసిన వస్తువులను ఈ డ్వాక్రా బజార్లో విక్రయిస్తారని చెప్పారు. అలానే రైతులు, చేతి వృత్తిదారులు, పొందూరు చేనేత కార్మికులు, వస్తువులను నేరుగా ఈ డ్వాక్రా బజార్లో అమ్మకాలు చేపడుతున్నారు. డ్వాక్రా బజారు ఒక్కొక్క స్టాల్‌కు ఒక్కొక్క ప్రత్యేకమని చెప్పారు. కొయ్య బొమ్మలు, చెక్క బొమ్మలు, చేనేత వస్త్రాలు, పొందూరు ఖద్దరు, ఆత్రేయపురం పూతరేకులు, మందస కోవా, పలాస జీడిపప్పు, జనపనార బ్యాగులు, మట్టి గాజులు, సహజ సిద్ధంగా తయారుచేసిన పచ్చళ్ళు, పట్టు వస్త్రాలు, మాడుగుల బెల్లం, గోపి మంచూరియా, పట్టు వస్త్రాలు, సిక్కోలు ప్రజలు తయారుచేసిన డెకరేషన్ ఫ్లవర్స్, బాపట్ల పట్టు వస్త్రాలు, అరకు కాఫీ పొడి, బొమ్మల కొలువు, ఇంట్లో వినియోగించే పింగాణి వస్తువులు, ప్లేట్లు, గ్లాసులు, చేతి వృత్తులచే తయారుచేసిన మట్టి గ్లాసులు, మట్టి పాత్రలు, మట్టి కుండలు ను అమ్మకాలకు ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కొరికాన రవికుమార్, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, అరవల రవీంద్ర, మాదారపు వెంకటేష్, రెడ్డి గిరిజాశంకర్, పాండ్రంకి శంకర్ కెల్లా కొండలరావు, పాల్గొన్నారు.

## ఎస్సీ జాబితాలో చలామణి అవుతున్న ఇతర కులాలకు చెందిన వారిని తొలగించాలని ఆర్డీవోకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి



**గుంతకల్లు జనవరి 6 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** కురువ సామాజిక వర్గం వారిని ఎస్సీల జాబితా నుంచి తొలగించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ ఉసురుపాటి. బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై భీమ లింగ ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై.భీమలింగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కులగనన సర్వేలో గతంలో వాలంటరీ ద్వారా కొన్ని తప్పిదాలు ఉన్నాయని,మాదిగలను, క్రిస్టియన్లుగాను,అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఆర్థికంగాను, సామాజికంగాను రాజకీయం గాను,ఉద్యోగ పరంగాను అభివృద్ధి చెంది బి. సి. లుగా చెలామణి అవుతున్న కురుబ సామాజిక వర్గం వారిని కొన్ని కొన్ని సచివాలయలలో ఎస్సి లుగా గుర్తించారు.అలాంటి వారిని ఎస్సి జాబితాలో నుండి తొలగించి వారిని బి. సి. లు గానే గుర్తించాలి, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సి వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు ఆర్థికంగాను,సామాజికంగాను,రాజకీయంగాను అభివృద్ధి చెందక చదువుకున్న మాదిగ బిడ్డలు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. ఇలాంటి సమయంలో మళ్ళీ ఇప్పుడు కురువ సామాజిక వర్గాన్ని ఎస్సి లుగా గుర్తిస్తున్నారు.వెంటనే వారిని, ఎస్సి జాబితాలో నుండి తొలగించాలి అలాగే మాదిగ బిడ్డలను క్రిస్టియన్ జాబితా లో నుండి తొలగించి వారిని ఎస్సిలుగా గుర్తించాలి,అలాగే అవకతవకలును సరిచేసు కోవడానికి కొంత సమయం పొడిగించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను కలుపుకొని ఆర్డివో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ వై. ఎర్రిస్వామి,పట్టణ అధ్యక్షులు బి.సంపత్ కుమార్,అధికార ప్రతినిధి రమేష్, ప్రధాన కార్యదర్శి బుర్ల.రాజేష్, అశోక్,మస్తాన్,దుర్గ ప్రసాద్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి హాస్టళ్లకు నూతన భవనాలు

# కేటాయించాలని ఆర్డీవోకు ఏఐఎస్ఎఫ్ వినతి

**గుంతకల్లు జనవరి 6 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** గుంతకల్లు నియోజకవర్గం లో శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి హాస్టళ్లకు నూతన భవనాలు కేటాయించాలని ఆర్డీవోకు ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమవారం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి వినోద్ వెంకట్ నాయక్ అఖిల్ మాట్లాడుతూ గుంతకల్లు మండలం పాత కొత్త చెరువు గ్రామంలో ఉన్నటువంటి బీసీ బాయ్స్ హాస్టల్ అదేవిధంగా గుత్తి పట్టణంలో ఉన్నటువంటి కోటా హాస్టల్ కు కొత్త భవనం ఇవ్వాలి ఈ రెండు హాస్టల్లు దాదాపు 40.45 సంవత్సరాలు కట్టినటువంటి నిర్మాణం ఈ హాస్టల్లో పిచ్చులు ఊడి ఇప్పుడు విద్యార్థుల మీద పడిపోవడానికి సిద్దగా ఉన్నాయి ఒకసారి అధికారులు పరిశీలన చేసి ఈ రెండు హాస్టళ్లకు నూతన భవనాలు వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. అదేవిధంగా గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ఉర్దూ జూనియర్ కళాశాల ను 2025..2026 సంవత్సరనికి నూతన అడ్మిషన్లను ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రోహిత్ శివమణి పట్టణ సహాయ కార్యదర్శి సమీర్ పట్టణ నాయకులు జయరాం ముత్యానంద భాస్కర్ సూరి పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం సేవకు పట్టణ ప్రముఖులు దేవి దేవేంద్రప్ప పుణ్య దంపతులు.



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ మహా విష్ణువు మహాలక్ష్మి కొలువైనశ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఆహ్వాన పత్రికలను పెట్రోల్ బంకు పట్టణ ప్రముఖులైన దేవి దేవేంద్రప్ప దంపతులకు ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు ఆహ్వాన పత్రికను ఇవ్వడం జరిగినది. అనంతరం దేవేంద్రప్ప మాట్లాడుతూ నీవు చేస్తున్న దైవ పుణ్యకార్యంలో మేము కూడా భాగస్వామి కావాలని ఆ స్వామి అమ్మవారి అనుగ్రహంతో నేను నా వంతు దేవస్థానానికి ఒక మంచి సేవ చేయాలని అనుకుంటున్నాను అందుకు గాను ఈరోజు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాశ్వత ధూప దీప సేవకు 5 లక్షల వెయ్యినూట 16 రూపాయలు (5'00.1116 )ఇవ్వడం జరిగినది. అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడుతూ ఈరోజు దేవస్థానం లో అందరిని భాగస్వాములు చేయాలని మంచి సంకల్పంతో స్వామి అమ్మవారి శాశ్వత నిత్య నైవేద్య దీప దూప సేవలకు పూజలకు ఆలయ ట్రస్ట్ శ్రీవారి నిధికి మహారాజ పోషకులు 5.01116 రూపాయలు రాజ పోషకులు 2.01.116 రూపాయలు పోషకులు 1,01.116 రూపాయలు ఏర్పాటు చేయడం జరిగినది అందులో భాగంగా ఈరోజు స్వామి అమ్మవారి సేవకు దేవి దేవేంద్రప్ప పుణ్య దంపతులు 5.01.116 /రు ముందుకు వచ్చినందుకు వారికి ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ రాతి దేవస్థానంలో (అన్నప్రసాద వితరణ)లో అన్నదాన ఆశ్రమంలో భక్తులు ప్రజలు మంచి మనసున్న అందరూ సహృదయంతో భాగస్వాములు కావాలని ఇది అందరి దేవస్థానం అని తెలియజేయడం జరిగింది అర్చకులు చెన్నకేశవ స్వామి ఆశీర్వచనం మంత్రాత్సవంతో స్వామివారి వస్త్రం సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రవికుమార్, మురళి, ఓం శాంతి ప్రసాద్, ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఏఐ ఎఫ్ ఏ డబ్ల్యూ హెచ్ 34వ ఆవిర్భావ దినోత్సవం

**అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**



**గుంతకల్లు జనవరి 6 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** ఏఐ ఎఫ్ ఏ డబ్ల్యూ హెచ్ 34 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంతకల్లు అంగన్వాడి సెంటర్లు వద్ద సీఐటీయూ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జగదీష్ అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా జగదీష్ మరియు సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడి యూనియన్ కార్యదర్శి రేష్మ మాట్లాడుతూ అంగన్వాడి ఏర్పడి 34 సంవత్సరాల అవుతున్న మాకు మాత్రం కనీస వేతనం ఇవ్వడం లేదు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాటివిటీ వెంటనే ఇవ్వాలి,ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. మట్టి ఖర్చుల జీవో వెంటనే విడుదల చేయాలని.మినీ సెంటర్లో మెయిన్ సెంటర్ లుగా జీవో వెంటనే విడుదల చేయాలని.అన్ని యాపులను ఒక యాప్ గా ఏర్పాటు చేయాలని. గత ప్రభుత్వంలో 43 రోజులు సమ్మెలో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో మరో సమ్మకు కార్యచరణ ప్రకటిస్తామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొనడం జరిగింది.

## గుంతకల్లు అంగన్వాడి సెంటర్లు వద్ద జెండా ఆవిష్కరణ చేసిన సీఐటీయూ నాయకులు

**గుంతకల్ ప్రజా జ్యోతి:జనవరి 6** ఏఐ ఎఫ్ఏ డబ్ల్యూ హెచ్ 34వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా గుంతకల్ అంగన్వాడి సెంటర్ల దగ్గర జండా ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షునిగా జగదీష్ వహిస్తూ.. ఈ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడి యూనియన్ కార్యదర్శి రేష్మ మాట్లాడుతూ.. అంగన్వాడి ఏర్పడి 34 సంవత్సరాల అవుతున్న మాకు మాత్రం కనీస వేతనం ఇవ్వడం లేదు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాటివిటీ వెంటనే ఇవ్వాలి, ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని. మట్టి ఖర్చుల జీవో వెంటనే విడుదల చేయాలని. మినీ సెంటర్లో మెయిన్ సెంటర్ లుగా జీవో వెంటనే విడుదల చేయాలని. అన్ని యాపులను ఒక యాప్ గా ఏర్పాటు చేయాలని. గత ప్రభుత్వంలో 43 రోజులు సమ్మెలో భాగంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో మరో సమ్మకు కార్యచరణ ప్రకటిస్తామని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొనడం జరిగింది.

## ఉత్తరాంధ్ర ఎరుకల సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గొర్లె సూర్యారావు



**పొందూరు , జనవరి 6 :** పొందూరు మండల కేంద్రం ఎరుకల కాలనీకి చెందిన గొర్లె సూర్యారావు ఎరుకల సేవా సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డారు. ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు , ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షులు గేదెల రమణ మూర్తి ,ఉత్తరాంధ్ర జిల్లాల కమిటీ ప్రధాన కార్యదర్శి దాసరి నారాయణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో సూర్యారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గొర్లె సూర్యారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎరుకల జాతి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈయన ఎంపిక పట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గాదు నాగరాజు,పలు పార్టీల నాయకులు ,పలు స్వచ్ఛంద సంఘాలు శుభాకాంక్షలు తెలిపారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో గైనిక్ సేవలు భేష్

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న గైనకాలజిస్ట్ సుజాత**

**కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం**

**స్థానికురాలు లక్ష్మీ లావణ్య**



**పొందూరు , జనవరి 6 :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేసుకునేందుకు భయపడే రోజుల నుండి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకుంటా అంటూ లక్ష్మీ లావణ్య తన తొలి ప్రసవాన్ని పొందూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చేయించుకుంది. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ రాంబిల్లి అప్పారావు తనయురాలు అయిన లక్ష్మీ లావణ్య గర్భవతి అయిన మొదటి నెల చికిత్స పొందేందుకు వచ్చిన ఆమె ఆసుపత్రిలో సూపరిండెంట్ గా ,గైనకాలజిస్ట్ గా సేవలు అందిస్తున్న డాక్టర్ మెట్ట సుజాత సేవలుకు మెచ్చి అక్కడే ట్రీట్మెంట్ తీసుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి నెల చికిత్స కొరకు వచ్చిన తరుణంలో డాక్టర్ సుజాత చూపించిన కేరింగ్ , ఆదరణ, చెప్పిన జాగ్రత్తలు నచ్చి నాటి నుండి తొమ్మిది నెలలు పూర్తయ్యేవరకు ప్రతీ నెల మేడం దగ్గరే చికిత్స తీసుకున్నట్లు ఆమె వివరించింది. భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడం తో హెల్త్ కార్డు ఉందని కుటుంబ సభ్యులు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకోమని సూచించిన ప్రవేట్ ఆసుపత్రిలో కంటే డాక్టర్ సుజాత మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని నమ్మిన తన విశ్వాసం నేడు రుజువైందని తెలిపారు. డాక్టర్ దగ్గరుండి డెలివరి చేయడంతో తల్లి బిడ్డతో కలిసి క్షేమంగా ఇంటికి చేరుకుంటున్నానని లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. ఆసుపత్రి సిబ్బంది కూడా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తున్నారని అన్నారు. ప్రసవాలు దగ్గర నుండి మహిళలకు అవసరమైన అన్ని రకాల గైనిక్ సమస్యలకు డాక్టర్ సుజాత మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రవేట్ ఆసుపత్రిలో లక్షలు పోసి వైద్యం చేసుకునే కంటే మనకు అందుబాటులో కార్పొరేట్ ఆసుపత్రి రీతిలో వైద్యం అందిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు.

# పొందూరు లో డయేరియా విజృంభణ





**కస్పావీధిలో ప్రబలిన డయేరియా**

**బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

**అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ , వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ**

**పొందూరు , జనవరి 6 :** పొందూరు మండల కేంద్రంలో డయేరియా వ్యాధి విజృంభిస్తోంది. మండలంకేంద్రంలోని కస్పావీధిలో ప్రబలిన డయేరియా రోజు రోజుకూ విస్తరించడం తో స్థానికులు భయాందోళనకు గురి అవుతున్నారు. మూడు రోజుల క్రితం డయేరియా వ్యాధి సోకడంతో ముందుగా పొందూరు ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆ వీధికి చెందిన 15 మంది డయేరియా తో బాధపడుతున్నారు. భాదితులను పొందూరు సి. హెచ్.సి కి తరలించి చికిత్స అందించారు. దీంతో ఎమ్మెల్యే కూన రవికుమార్ పంచాయతీ సిబ్బందిని , వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. డి. హెచ్. ఎం. ఓ కృష్ణ తో ఫోన్లో మాట్లాడారు. అనంతరం డి. హెచ్. ఎం. ఓ తో కలిసి రవికుమార్ బాధితులను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రానున్న పండుగ రోజుల్లో వ్యాధి మరింత విజృంభించే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని , పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు ను ఆదేశించారు. అనంతరం డి. హెచ్. ఎం. ఓ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రమైన డయేరియా లక్షణాలతో భాదపడుతూ చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. వ్యాధి తీవ్రత పెరగడంతో తాడి వలస పి. హెచ్.సి వైద్యులు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కస్పావీధిలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది కస్పావీధి తో పాటు పరిసర వీధులలోనూ ప్రత్యేక పారిశుద్ధ్యం నిర్వహించారు. వీటితో పాటు త్రాగునీటి వనరులలో క్లోరినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు, మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిల పల్లి రామ్మోహన్ , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, బాల, కోరుకొండ సాయి , తాడివలస వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** పోటీలు సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతూ ప్రజల్లో చైతన్యాన్ని తెస్తాయిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు స్థానిక సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం వద్ద ఉన్న ఆంధ్రరత్న మార్గం రోడ్డుపై ఏర్పాటు చేసిన ముత్యాల ముగ్గుల పోటీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు వారికి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు చెప్పారు ఈ సందర్భంగా రంగవల్లుల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావడం చాలా సంతోషదాయకమని కలెక్టర్ సూచించారు మహిళా మూర్తులు సృజనాత్మకతకు మారుపేరని పేర్కొన్నారు రంగ వల్లుల పోటీల్లో మీ సృజనాత్మకతను ప్రదర్శించి విజేతలు కావాలని చెప్పారు మహిళలు అమూల్యమైన సమయాన్ని వెచ్చించి చురుగ్గా పాల్గొనడంపై అభినందనలు తెలిపారు పోటీలలో పాల్గొన్న మహిళలంతా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో విజేతలుగా ఆకాంక్షించారు పోటీల్లో పాల్గొన్న పురపాలక సంఘం పాఠశాల బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినీలను ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వ్యవహరించాలని సూచించారు సామాజిక బాధ్యతతో యాజమాన్యం వార్తలు ప్రచురించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు ప్రజలతో మమేకమై ఇటువంటి కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలలోని జిల్లాలతో కలిపి సుమారుగా 81 కేంద్రాలలో నిర్వహించడాన్ని ఆంధ్రజ్యోతి యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె ఉమ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆంధ్రజ్యోతి జిల్లా బ్యూరో నవీన్ బాపట్ల ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ ధనరాజు ఏబీఎన్ రిపోర్టర్ మురళి ఆంధ్రజ్యోతి రూరల్ రిపోర్టర్ చెన్నకేశవరెడ్డి మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పుట్టిన రోజు సందర్భంగా స్కూల్లో మొక్కను నాటిన విద్యార్థి..

**హిరమండలం జనవరి 06, ప్రజా జ్యోతి న్యూస్ ..** హిరమండలం మండలం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అవలంగిలో ఈరోజు 8వ తరగతి విద్యార్థి కొమనాపల్లి ఉదయ్ కుమార్ జన్మదినం సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయుడు డొకర ధనుంజయ మాష్టారు విద్యార్థి చేత అశోక మొక్క (181వది)నాటించడం జరిగినది..



## నెల నెల పెన్షన్లలో కోతలు విధిస్తోంది ఈ కూటమి ప్రభుత్వం....మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి,



**పాతపట్నం జనవరి06, ప్రజా జ్యోతి న్యూస్..** వైఎస్సార్సీపీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన ఐదేళ్ల పాటు ఎలాంటి వివక్షలకు తావు లేకుండా ఠంచనుగా, పారదర్శకంగా అందించిన పెన్షన్లపై జన్మభూమి కమిటీల రాజ్యం మళ్లీ మొదలైంది. టీడీపీ జనసేన – బీజేపీ కూటమి ప్రభుత్వంలో సామాజిక పెన్షన్ పంపిణీ పూర్తిగా రాజకీయ నేతల కనుసన్నల్లో సాగుతుంది. గతం కంటే ఎక్కువ పెన్షన్ ఇస్తున్నామని ఓవైపు చెబుతూనే.. మరోవైపు వారి సంఖ్యను తగ్గిస్తూ వస్తోంది. నెల నెల పెన్షన్లలో కోతలు విధిస్తోంది ఈ కూటమి ప్రభుత్వం.గత ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి మద్దతు పలికారంటూ వృద్ధులని కూడా చూడకుండా వారి పింఛన్లను తొలగించేస్తున్నారు. కొందరి పేర్లున్నా వారికి పింఛన్లు ఇవ్వడంలేదు. మరికొందరి పింఛన్లను సుదూరంలోని జిల్లాలకు పంచాయతీ సెక్రటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్ లాగిన్ నుంచి బదిలీచేశారు. పింఛన్దారులను బెదిరించి తమవైపు తిప్పుకునేందుకు పచ్చనేతలు ఈ తరహా అక్రమాలకు పాల్పడుతున్నారు. వారు మాట వినకపోతే తొలగించేందుకూ సిద్ధమవుతున్నారు.పింఛన్ దారుల పట్ల చంద్రబాబు ప్రభుత్వం కనికరం చూపడంలేదు. సాధ్యమైనంత మంది లబ్ధిదారులకు పింఛను రద్దు చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. దివ్యాంగులు, వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారినీ వదలడంలేదు. అంగ వైకల్యం, వివిధ రకాల వ్యాధులకు గురై పింఛన్లు పొందుతున్న మొత్తం 8,18,900 పింఛనాదారుల అర్హత, అనర్హతలను మరో విడత ప్రభుత్వ వైద్యుల ద్వారా పరిశీలన చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది

## బి పాజిటివ్ 2 యూనిట్లు బ్లడ్ ఇప్పిచ్చిన రెడ్ డ్రాప్





**గుంతకల్లు జనవరి 6 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** సోమవారం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న గిరిరాజు అనే పేషంట్ కి రెండు యూనిట్ల ఓ పాజిటివ్ రక్తం రీప్లేస్ అవసరం కాగా భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రధాన కార్యదర్శి మరియు రెడ్ డ్రాప్ సభ్యుడు అంబేద్కర్ నగర్ కి చెందిన రక్తదాత జింకల వేణుగోపాల్ 24 వసారి మరియు విలేఖరి రక్తదాత టీ.ఆనందరాజు 3 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ఫౌండర్ రెహమాన్, ప్రెసిడెంట్ గులాం మహమ్మద్, లెజండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రంజాన్,రక్తదాత ప్రవీణ్ కుమార్,జింకల మంతకల్ పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబంలో విషాదం

**గుండెపోటుతో సి.ఆర్.పి.ఎఫ్ జవాన్ మృతి**

**ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు , గ్రామస్తులు**



**పొందూరు , జనవరి 6 :** పొందూరు మండలం తోలాపి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఛత్తీస్ ఘడ్ లో సి.ఆర్.పి.ఎఫ్ గా విధులు నిర్వహిస్తున్న బొనిగి రమణా రావు పండుగ సందర్భంగా సెలవు నిమిత్తం తన స్వగ్రామం చేరుకున్నారు. సరదాగా కుటుంబ సభ్యులతో గడుపుదామని వచ్చిన ఆ జవాన్ కుటుంబ సభ్యులకు విధి తీవ్ర శోకాన్ని మిగిల్చింది. తెల్లవారుజామున బాత్రూం లో కాలకృత్యాలు తీర్చుకున్న సమయంలో అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో బొనిగి రమణా రావు అక్కడిక్కడే పడిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమై వెంటనే శ్రీకాకుళం రిమ్స్ కు తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఆ కుటుంబంలో , గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈయనకు ఒక భార్య ఇద్దరు పిల్లలు. ఈయన ఇద్దరు పిల్లలు చార్టెడ్ అకౌంటెంట్ చదువుతున్నారు. రమణా రావు మృతి పట్ల మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు, వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , స్థానిక సర్పంచ్ ప్రతినిధి పప్పల రాధాకృష్ణ ,మాజీ ఎంపీటీసీ పొన్నాడ అప్పారావు , నీటి సంఘం ఉపాధ్యక్షులు దుంపల సత్యం , మాజీ ఎంపిటిసి పప్పల అప్పలనాయుడు , కనిమెట్ట చౌదరి శ్రీనివాస రావు ,పారా మిలటరీ అసోషియేషన్ మెంబర్ వై. ఎ నాయుడు , సి.ఆర్.పి.ఎఫ్ ఎస్. ఐ తిరుమల , సిబ్బంది , గ్రామస్తులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు

## గుమ్మనూరు జయరాం కి, ఈశ్వర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గుంతకల్ టీడీపీ వాల్మీకి సాధికర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి మస్తానప్ప



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కు ఆలూరు నందు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తలారి మస్తానప్ప టిడిపి వాల్మీకి సాధికార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మరియు తలారి సరోజమ్మ 18వ వార్డు ఇన్చార్జ్, రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ జిల్లా పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు ఇరువురు కలిసి ఎమ్మెల్యేకి పూలమాలవేసి శాల వాళ్ళతో సత్కరించారు అనంతరం నియోజకవర్గ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ పోరాటలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ పట్టణంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడంతో విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి వినోద్ వెంకట్ నాయక్ అఖిల్ మాట్లాడుతూ 2019 జులై 28వ తేదిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం తొలగిస్తామని వైసిపి ప్రభుత్వం ప్రకటిస్తే ఆ రోజు నుంచి నేటి వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని అవిశ్రాంతంగా పోరాటం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.. 2019 ఆగస్టు 8వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలని వేలాది మంది విద్యార్థులను రోడ్డు మీదకు తీసుకువచ్చి ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్టు చేసి కేసులు బనాయించి స్టేషన్లలో బూట్లతో దెబ్బలు తిని దాదాపు నాలుగున్నర సంవత్సరం కోర్టు చుట్టూ వాయిదాలకు తిరుగుతూ ఆగస్టు 9 2019 తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదు రోజులపాటు చికిత్స పొంది డిశ్చార్జ్ అవ్వడం జరిగింది. ఆనాటి సందర్భంలో ఇప్పుడు అధికారంలో ఉన్న ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు అందరూ కూడా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులకు కాల్ చేసి మీ పోరాటం అభినందనీయం ఇలానే పోరాటం కొనసాగించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ నాయకులు పోరాడాలని ఆరోజు విద్యార్థి నాయకులకు తెలియజేశారు.. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర సంవత్సరాలు సుదీర్ఘంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని పోరాటం కొనసాగించింది ఏఐఎస్ఎఫ్ నాయకుల పైన అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం విద్యార్థి నాయకుల పైన ఎన్ని కేసులు పెట్టినా కూడా బెదరకుండా పోరాటం కొనసాగించాం ఎందుకంటే గ్రామీణ పట్టణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేక విద్యాసంస్థలకు వదిలేసి పనులకు వెళ్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగిస్తే చాలామంది విద్యార్థులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక సమస్యను తీసుకుంటే ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వదలకుండా పోరాటం చేసే విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.. వేలాదిమంది వందలాదిమంది విద్యార్థులతో ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలలో జీపు జాతాలు బైకు ర్యాలీలు ఎక్కడికక్కడ సమావేశాలు పెడుతున్న సందర్భంలో మంత్రుల అడ్డగింతలు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీర్చుకో పోవడంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు కీలకపాత్ర పోషించారు.నేడే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతా ఉన్నది అంటే దానికి ప్రధాన కారణం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినటువంటి ఘనత ఏఐఎస్ఎఫ్ కే దక్కుతుంది.. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఐఎస్ఎఫ్ నాయకులు చేస్తున్న పోరాటం అభినందనీయం మీరు ఇలానే కొనసాగించాలని మాట్లాడిన వారు ఆ సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు మీ పోరాటం ఆగకూడదు అని చెప్పినటువంటి వారు నేడు ఆ సమస్య పరిష్కారం అయినప్పటికీ కనీసం విద్యార్థి సంఘాల నాయకులను గుర్తించకపోవడం బాధాకరం. నేడే రాష్ట్రవ్యాప్తంగా మా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించిందని పేపర్లలో ప్రకటిస్తున్న విద్యాశాఖ మంత్రి ఎమ్మెల్యేలు మంత్రులు ఒక్కసారి ఈ సమస్యను మీ దృష్టికి ఎవరు తీసుకువచ్చారు దాదాపు నాలుగున్నర సంవత్సరాల పాటు ఈ సమస్య విద్యార్థుల కష్టాలు తీర్చాలని పోరాడినటువంటి వారిని మీరు మర్చిపోయారని మేం భావిస్తున్నాం. అధికారం ఎప్పుడూ కూడా శాశ్వతం కాదు. మా పోరాటం విద్యారంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం. పరిష్కారం అయ్యేంతవరకు కూడా మా పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం..మా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసిందని గత ప్రభుత్వం తీసివేసిందని ప్రతి జిల్లాలలో ప్రతి మండల కేంద్రంలో నిన్న ప్రారంభోత్సవ సభలో మాట్లాడినారు కానీ ఈ నాలుగున్నర సంవత్సరాలుగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని పోరాటం చేసిన విద్యార్థి నాయకుల పైన ఎక్కడ కూడా మాట్లాడలేదు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు కేసులు పెట్టించుకుని దాదాపు కొన్ని సంవత్సరాల పాటు కోర్టుల చుట్టూ వాయిదాలకు కూడా తిరిగిన సంఘటనలు చాలా జిల్లాలలో ఉన్నాయి దానిని రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయింది.. ఏదేమైనప్పటికీ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ పోరాట విజయమని నేను భావిస్తున్నాను సుదీర్ఘంగా ఒక సమస్యను నాలుగున్నర సంవత్సరాల పాటు ఉద్యమాలతో పోరాడి కేసులను లెక్కచేయకుండా లాటి దెబ్బలకు భయపడకుండా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులకు ఉద్యమ అభినందనలు.. భవిష్యత్తులో విద్యారంగానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయం తీసుకున్న విద్యారంగ సమస్యలు పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ అగ్ర బాగానే ఉండి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము అదేవిధంగా మీరు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీను తల్లికి వందనం ప్రతి బిడ్డకు 15000 ఈ విద్యా సంవత్సరం నుంచి జమ చేయాలని కోరుచున్నాము అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షలకు పైగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు 3580 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం సుదీర్ఘంగా పోరాటం చేసే విజయం సాధించాము అలా నే ఈ రెండు పథకాలు అమలు చేయకపోతే మీ ప్రభుత్వం పైన కూడా ఏఐఎస్ఎఫ్ జండా ఎత్తక తప్పదు పోరాటం చేయక తప్పదు ఆ సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటం ఆగదని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి రోహిత్, శివమణి పట్టణ ఉపాధ్యక్షులు షేక్షావలి ,పట్టణ సహాయ కార్యదర్శి సమీర్, కళాశాల నాయకుడు లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు జయరాం ,సతీష్ నాయక్, మనోజ్, మల్లీ ముత్యానంద, కళాశాల నాయకులు పాల్గొనడం జరిగింది

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెళ్ళి కానుకలు అందజేత



**గండేపల్లి ప్రజా జ్యోతి రిపోర్టర్ అరుణ :** కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి జనవరి 6 : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన తూము లావణ్య జ్యోతుల శివ దంపతులకు గోనేడ గ్రామానికీ చెందిన పార్వతి నిమ్మల శివ దంపతులకు, కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో జగపతినగరం గ్రామానికి చెందిన దేవి, మలిరెడ్డి వీరభద్రరావు దంపతులకు కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు 20 వేల రూపాయలు చొప్పున మూడు జంటలకు 60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వివాహం చేసుకొనే పెదింటి వధువు తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, దీనికోసం 9 రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట రవి, తోట గాంధీ, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, చదరం చంటిబాబు, నీలం శ్రీను, తూము కుమార్, గుడాల రాంబాబు, మంచి కంటి శ్రీను, జట్ల వీరబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, బద్ది సురేష్, కిర్లంపూడి ఎండిఓ హరికృష్ణ, నందమూరి కంచుమర్తి రాఘవ, కాళ్ల వెంకటేష్, అడబాల పెద్దబాబు, పల్లికొండ భద్రం, పుర్రే సూరన్న, గొల్లపల్లి సూరిబాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు

# పిజిఆర్ అర్జీలు చట్ట పరిధిలో విచారణ



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ టి పి విఠలేశ్వర్ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జనవరి 6న సోమవారం అడిషనల్ ఎస్పీ నిర్వహించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించా రు అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని భాధితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను అడిషనల్ ఎస్పీ ఆదేశించారు కుటుంబ కలహాలు భూ వివాదాలు ఇతర సమస్యల పై 37 అర్జీలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్ సెల్ ఎస్ ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దాం రండి కదలిరండి..

**అధికారులు, ఎన్ డి ఏ కూటమి నాయకులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..**



**పాతపట్నం జనవరి06, ప్రజా జ్యోతి న్యూస్** ఈ నెల 8వ తేదీన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం రానున్న నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల అధికారులు, నాయకులతో సమీక్ష నిర్వహించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా చేద్దామని అన్నారు. ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని అన్నారు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అధికారులు నాయకులు ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామని తెలియజేశారు.

## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

**ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**



**పొందూరు , జనవరి 6 :** రాష్ట్రంలో రైతులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం దల్లి పేట గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలం సరిహద్దులు , గట్లు సమస్యల తదితర రైతుల సమస్యలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామాలకు చేరుకుని రైతుల సమస్యలకు పరిష్కరించే దిశగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. గతంలో భూ రీ సర్వే అసంపూర్తిగా జరిగిందని, రీ సర్వే పేరుతో రైతుల మధ్య సమస్యలను సృష్టించిందని తెలిపారు. ప్రతీ ఒక్క రైతు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, తహశీల్దార్ వెంకటేష్, టిడిపి నాయకులు , కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## పింఛన్ల పంపిణీ అలసత్వం వహించరాదు - కమిషనర్



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి సోమవారం మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు సచివాలయ సిబ్బంది మరియు పురపాలక సంఘ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హౌస్ హోల్డ్ జియో టాకింగ్ సర్వే ఎన్టీఆర్ భద్రతా భరోసా పింఛన్ల పంపిణీ తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు పింఛన్ల పంపిణీ లో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించారు ఐవీఆర్ఎస్ కాల్స్ లో లబ్ధిదారులు సిబ్బందిపై ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు పింఛన్ల పంపిణీలో పారదర్శకంగా వ్యవహరించాలని కమిషనర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అన్ని విధాల అండగా ఉంటా - ముదునూరి



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో ఈరోజు జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం పై ఆడిట్ జరిగిన సందర్భంలో ఫీల్డ్ అసిస్టెంట్ పై మోపిన అభియోగం కారణంగా తలెత్తిన వివాదం నేపథ్యంలో గాయపడిన ఎంపీటీసీ అమరాది కాశీ జగన్నాథం ని ప్రత్తిపాడు ప్రభుత్వ హాస్పిటల్ లో పలకరించి జరిగిన విషయం పే వివరాలు అడిగి తెలుసుకొని నేను మన పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ಡ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్ జడ్పిటిసి బెహరా రాజేశ్వరి ప్రత్తిపాడు మండలం పార్టీ అధ్యక్షులు రామిశెట్టి బుల్లిరామకృష్ణ ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు పోకనాటి వెంకటేశ్వరరావు యాళ్ళ యేసు లీగల్ సెల్ మెంబెర్స్ నాగేంద్ర రాజు పలివెల బెహరా లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# సైకిల్ తొక్కితే కలిగే అద్భుతమైన లాభాలు!



సైకిల్ తొక్కడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉంటాయి. మంచి వ్యాయామం అవుతుంది. అయితే, సైక్లింగ్ వల్ల మానసికంగానూ మంచి లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సైక్లింగ్ మనలోని మానసిక ఒత్తిడి సమస్యను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అది ఔట్?డోర్, ఇండోర్ సైక్లింగ్ ఏదైనా మంచిదే అంటున్నారు. శరీరంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. సైక్లింగ్ వల్ల శరీరంలో ఫీల్ గుడ్ హార్మోన్స్ ఎండార్ఫిన్స్ విడుదల ఎక్కువ అవుతుంది. దీనివల్ల మానసిక ఒత్తిడి తగ్గేందుకు ఉపయోగపడుతుంది. సైక్లింగ్ వల్ల ఆందోళన, డిప్రెషన్ కూడా తగ్గుతాయని కొన్ని అధ్యయనాల్లో తేలింది. మానసిక సమస్యలతో బాధపడే వారు సైక్లింగ్ చేస్తే ఉపశమనంగా అనిపిస్తుంది. సైక్లింగ్ వల్ల శరీరానికి బోలెడు లాభాలు ఉంటాయి. రెగ్యులర్ సైక్లింగ్ చేస్తే కండరాలు పెరిగేందుకు తోడ్పడుతుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు రెగ్యులర్‌గా సైక్లింగ్ చేయడం మంచి వ్యాయామంగా ఉంటుంది. సైక్లింగ్?తో క్యాలరీ ఎక్కువగా బర్న్ అవుతాయి. దీంతో వెయిట్ లాస్?కు ఉపకరిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులతో ఇబ్బందిపడుతున్నవారు డాక్టర్ సలహా మేరకు సైకిల్‌ను తొక్కడం అలవాటు చేసుకుంటే ఆయా నొప్పుల నుంచి సులభంగా బయట పడవచ్చు. సైకిల్ తొక్కడం వల్ల కీళ్లకు సపోర్ట్ లభిస్తుంది. దీంతో కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇక సైక్లింగ్ అనేది గొప్ప కార్డియో వ్యాయామం అంటున్నారు నిపుణులు.. దీని వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుందని చెబుతున్నారు. సైక్లింగ్ వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. రోజూ సైకిల్‌ను తొక్కితే హైబీపీ తగ్గుతుంది. బీపీ, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. సైకిలింగ్ జీవక్రియ రేటును మెరుగుపరుస్తుంది. కండరాలను పెంచుతుంది. శరీరంలో కొవ్వును కరిగిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు తమ రొటీన్‌లో సైక్లింగ్‌ను కచ్చితంగా చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు. సైక్లింగ్ మీ బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది ప్రతిరోజూ సుమారు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కితే.. ఒక ఏడాదిలో దాదాపు ఐదు కిలోల కొవ్వును కరిగిస్తుందట.

# గోంగూర తింటే ఆరోగ్య ప్రయోజనాలు

తరచూ గోంగూర తినేవారిలో కళ్లకు సంబంధించిన సమస్యలు చాలా వరకు దూరమవుతాయని చెబుతున్నారు. గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గొంగూర ఉపయోగపడుతుంది. ఆకుకూరలు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలిసిందే.. ఆకుకూరల్లో పాలకూర, కొత్తి మీర, బచ్చలి కూర, గొంగూరను చాలా మంది ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే.. అన్నిరకాల ఆకుకూరల్లో కంటే గోంగురలో ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు పుష్కలంగా ఉన్నాయని నిపుణులు చెబుతుంటారు. తరచూ గోంగూర తినేవారిలో కళ్లకు సంబంధించిన సమస్యలు చాలా వరకు దూరమవుతాయని చెబుతున్నారు.



గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, రైబోఫ్లేవిన్, కెరోటిన్‌లు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. రోజు గోంగురను తింటే.. జీర్ణక్రియ యాక్టివ్ గా పనిచేస్తుంది. అన్నం తొందరగా జీర్ణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఎముకల సమస్యలతొ బాధపడేవారిలొ గోంగూర సమర్థవంతంగా పనిచేస్తుంది. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణ శక్తిని పెంచడంలో గోంగూర ఎంతో సహాయపడుతుంది. రక్త హీనత సమస్యతో బాధపడే వారు గోంగూరను తరచూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందుతారు. గోంగూరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బాడీలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల బరువు కూడా తగ్గే అవకాశం ఉంది. దగ్గు, ఆయాసం, తుమ్ములతో బాధపడేవారికి గోంగూర మంచి ఉపశమనం అంటున్నారు నిపుణులు. ఈ సమస్యతో బాధపడేవారు గోంగూర తినడం వల్ల ఫలితం ఉంటుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. గోంగూరలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. మనకు రోజూవారీగా కావాల్సిన విటమిన్ సిలో 53 శాతం గోంగూరలో ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే పీరియెడ్స్ నొప్పి నుంచి గొంగూర ఉపశమనం కలిగిస్తుంది. గోంగూరలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హైబీపిని తగ్గిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది. ఎముకలను దృఢంగా ఉంచడంలో, విరిగిన ఎముకలు త్వరగా అతుకునేలా చేయడంలో గొంగూర ఉపయోగపడుతుంది. గోంగూరలోని క్లోరోఫిల్స్ క్యాన్సర్ కణాల పెరుగుదలని కూడా కంట్రోల్ చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# ఉదయాన్నే ఒకే ఒక్క వెల్లుల్లిరెబ్బ తింటే..



వెల్లుల్లి అనేక ఔషధ గుణాలు కలిగిన పదార్థం. ఈ వెల్లుల్లిని వాసన, రుచి కోసం రోజువారీ ఆహారంలో ఉపయోగిస్తుంటారు. అయితే, ఈ వెల్లుల్లి నుండి పూర్తి పోషకాలను పొందడానికి ఉత్తమ మార్గం పచ్చిగా తినడం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇందుకోసం రోజూ ఖాళీ కడుపుతో ఒకే ఒక్క వెల్లుల్లి రెబ్బ తింటే చాలు అంటున్నారు. వెల్లుల్లిలో కార్బోహైడ్రేట్లు, కాపర్, ఫాస్పరస్, డైటరీ ఫైబర్, ప్రొటీన్, పొటాషియం, ఐరన్, విటమిన్ సి, బి6, మాంగనీస్, కాల్షియం, సెలీనియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. రోజూ ఉదయాన్నే వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల శరీరంలోని రోగ నిరోధక శక్తి మెరుగుపడుతుంది. ఇందులోని అల్లిసిన్ శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక క్రిములతో పోరాడుతుంది. వెల్లుల్లి రక్తపోటు స్థాయిలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను తినండి. ఇది మంచి ఫలితాలను ఇస్తుంది. రోజూ వెల్లుల్లి రెబ్బను తీసుకుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. వెల్లుల్లి గుండె ఆరోగ్యాన్ని, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా గొప్పగా సహాయపడుతుంది. వెల్లుల్లిలోని శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి తినాలనుకునే వారు ఉదయాన్నే ఒక వెల్లుల్లి రెబ్బను బాగా నమిలి, తర్వాత ఒక గ్లాసు వేడినీళ్లు తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళ్లు తాగితే హైపర్‌టెన్షన్ లక్షణాలు తగ్గుతాయి. వెల్లుల్లిలోని పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. శరీరం లోపల రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. వెల్లుల్లి తింటే.. లివర్, మూత్రాశయం పనితీరు మెరుగుపడుతుంది. వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని విషపదార్థాలను బయటకు పంపుతాయి.

## బెల్లం, లవంగాలు కలిపి తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యపరంగా కూడా పలు జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరి. అందుకే చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన ఆహారాలు కొన్ని ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందులో లవంగం, బెల్లం అతి ముఖ్యమైనది అంటున్నారు. బెల్లంతో కలిపి లంగాలు తీసుకుంటే శరీరం వేడిగా ఉంటుందని చెబుతున్నారు. ఇంకా అనేక ఆరోగ్యప్రయోజనాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.బెల్లం, లవంగాలను కలిపి తినడం వల్ల శరీరానికి విటమిన్ బి, ఎ, సి, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు లభిస్తాయి. బెల్లం, లవంగాలను కలిపి తీసుకుంటే గొంతు సంబంధిత సమస్యలన్నీ దూరమవుతాయి. ముఖ్యంగా గొంతు నొప్పి, జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు సంబంధిత సమస్యలకు సైతం ఇది దివ్యౌషధంగా చెప్పొచ్చు. లవంగం, బెల్లం కలిపి తీసుకుంటే గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటి సమస్యలన్నీ దూరమవుతాయి. బరువు తగ్గాలనుకుంటున్నారా అయితే లవంగం, బెల్లంను కలిపి తీసుకోవాలి. ఇందులోని గుణాలు కడుపు నిండిన భావన కలిగేలా చేస్తాయి. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడేవారికి కూడా ఇది బాగా ఉపయోగపడుతంది. ముఖ్యంగా ఆస్తమా, లంగ్స్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న వారికి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. బెల్లం, లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ బలోపేతమవుతుంది.



# సోయాబీన్స్ ఆరోగ్య ప్రయోజనాలు

సోయాబీన్స్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సహా అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే వివిధ రకాల పోషకాలను అందిస్తాయి. మీ ఆహారంలో సోయాబీన్‌లను చేర్చడం ద్వారా, మీరు తక్కువ పోషకాలు, కేలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని భర్తీ చేయవచ్చు. ఇది మీ మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో మీకు సహాయపడుతుంది. సోయాబీన్స్ అనేవి బఠానీ కుటుంబానికి చెందినవి. సోయా పాలు, టోఫు తయారీలో సోయాబీన్స్‌ను ఉపయోగిస్తారు. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. సోయాబీన్స్ తినడంతో వివిధ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. తరచూ మనం తినే ఆహారంలో దీన్ని భాగంగా చేర్చుకోవటం వల్ల పుష్కలమైన ప్రయోజనాలను పొందుతారని చెబుతున్నారు. సోయాబీన్స్‌ను తీసుకోవడంతో రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరాయిల్ స్థాయిలు చాలా వరకు తగ్గుతాయి. దీంతో రక్తప్రసరణలో ఇబ్బందులు ఏర్పడవు. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్స్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. సోయాను తీసుకోవడంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మ ఎలాస్టిసిటీని పెంచుతుంది. దీంతో ముడతలు రావు. చర్మం మెరుస్తుంది. సోయాబీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడంతో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా వరకు తగ్గుతుంది. సోయాబీన్స్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్ మాదిరి పని చేస్తాయి. ఈస్ట్రోజన్ స్థాయిలను ఇది రెగ్యులేట్ చేస్తాయి. సోయాబీన్స్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడంతో టైప్ 2 డయాబెటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. సోయాబీన్స్ తీసుకోవడంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇందులో ఉన్న ఫైటోకెమికల్స్, యాంటీఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి ఉపశమనం అందిస్తాయి. సోయాబీన్ పానీయాల్లో ఐసోఫ్లేవోన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి. సోయాబీన్ తీసుకోవడంతో జుట్టు కుదుళ్ల నుంచి బలంగా మారుతుంది. సోయాబీన్‌ను తీసుకోవడంతో సులభంగా బరువు తగ్గవచ్చు. సోయాబీన్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. సోయాబీన్స్‌ను తీసుకోవడంతో ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని తినడంతో నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. నిద్ర లేమి సమస్యలు దూరం అవుతాయి. ఎముకలను బలంగా మార్చడంలో సోయా బీన్స్ సహాయపడతాయి. ముఖ్యంగా మహిళల్లో మోనోపాజ్ సమయంలో ఎముకలు బలహీనంగా మారుతాయి. ఈ టైంలో సోయా ఉత్పత్తులు తినడం మంచిది.

# పెండింగ్ దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి

**ఎంపీడీవోలు తహసీల్దార్లు ప్రజావాణికి తప్పనిసరిగా రావాలి..!**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులు ధరణి భూ సేకరణకు సంబంధించిన దరఖాస్తుల కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని హాస్టళ్లను తనిఖీ చేసి సౌకర్యాలు పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని సూచించారు. త్వరలో మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఈ నెల 30 వ తేదీలోగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించాలని. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి లో సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. తమ పరిధిలోని భూ సేకరణకు సంబంధించిన కేసులను అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీవోలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరాలు అందించాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. లబ్ధిదారుల గుర్తింపునకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయడంపై అధికారులను అభినందించారు.



ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే పూర్తి చేయాలన్నారు. యాప్ లో వివరాలను తప్పుగా నమోదు చేసినట్లు తేలితే సర్వే చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అంచనా వ్యయం, పెండింగ్ బిల్లుల వివరాల వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఈజీఎస్, ఆర్అండ్ బీ, ఎస్డీఎఫ్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలి

**ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.**

**గోదావరిఖని ఏసీపి మడత రమేష్**

**కమాన్ పూర్ :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు జూలపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ . . చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మధ్యతరగతి వారే చదువుతారని తల్లిదండ్రులను వేధించకుండా పాఠశాలకు కళాశాలకు వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. యువత నేడు పెడదారిన పడుతుందని గంజాయి మద్యం ధూమపానానికి అలవాటు అవుతున్నారని అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. మైనర్ విద్యార్థులకు వాహనాలు వారి తల్లిదండ్రులు ఇస్తే తండ్రి యొక్క లైసెన్సును రద్దు చేయడం జరుగుతుందని అన్నారు ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసి ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో తల్లిదండ్రులకు ఖర్చుతో కూడిన పని అని అన్నారు. చాలామంది విద్యార్థులు కళాశాలలకు రాకుండా బయట తిరక్కుండా చెడుగాలవాటులకు దగ్గరవుతున్నారని అటువంటి విద్యార్థులను గుర్తించి వారికి సరైన సమాధానం చెప్పడం జరుగుతుందని అన్నారు.



చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు రైతులు మరియు దినసరి కూలీలు చేసుకుంటూ మీ మిమ్ములను చదివించడం జరుగుతాయని అన్నారు. వారిని వేధించి ద్విచక్ర వాహనాలు ఇప్పించాలని కోరడం సరికాదని వారు కైకలి కూలి చేసి మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలకు మరియు మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లేపల్లి శంకర్ గౌడ్, కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, ఏ ఎస్ ఐ లు రహీం ఖలీల్ ఖాన్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ఉపనదిలో దొంగలు పడ్డారు

**-మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా**

**-నిషారాత్రిలో అడ్డుఅదుపు లేకుండా ఇసుక రవాణా**

**-రెవెన్యూ, అధికార పార్టీ నేతలు, ప్రధాన పత్రికల పాత్రికేయులు అక్రమ దందాలో మిలాకత్**

**-అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్న కిన్నెరసాని**

**-గత నెల రోజులుగా యథేచ్ఛగా సాగుతున్న దందా**

**భద్రాద్రి :** ప్రజాస్వామ్యంలో ఫోర్త్ పిల్లర్ గా పిలవబడే మీడియాలో కొందరూ (ప్రధాన పత్రికలు) బూర్గంపాడు మండలంలో అక్రమాలతో రాజ్యమేలుతున్నారు. అవినీతి, అక్రమాలను వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సామాజిక బాధ్యతగా వ్యవహరించాల్సిన జర్నలిస్టులు కోట్లు సంపాదించేలనే లక్ష్యంతో అక్రమాలకు తెరలేపుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రధాన పత్రికలలో, శాటిలైట్ ఛానెల్ లో వర్కింగ్ జర్నలిస్టులుగా చలామణి అవుతూ, మీడియా అనే ముసుగు వేసుకున్న కొందరూ జర్నలిస్టులు, అధికార పార్టీ నేతలు, మాజీ జెడ్పీటిసి, రెవెన్యూశాఖ సిబ్బంది సహాయంతో గత నెల రోజులుగా సహజ సంపదను అక్రమంగా ఎల్లలు దాటిస్తున్నారు. తిలపాపం తలపిడికెడు అన్న చందంగా మీడియా, అధికార పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ, రెవెన్యూశాఖ సిబ్బంది కలిసి నిషారాత్రిలో ఇసుకను లారీలతో డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక, నాగారం గ్రామాలోని సరిహద్దుల్లో ఉన్న కిన్నెరసాని ఉపనది నుండి అక్రమంగా ఇసుకను భారీ యంత్రాల సహాయంతో టిప్పర్లలో లోడు చేసి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు తమఖాతాలో వేసుకుంటున్నారు.

**సోంపల్లి గ్రామంలో పాత్రికేయులు అక్రమంగా ర్యాంపు**

బూర్గంపాడు మండల పరిధిలోని కిన్నెసాని పరివాహక ప్రాంతమైన సోంపల్లి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది, అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి నెల రోజులుగా అక్రమంగా ఇసుక ర్యాంపు ను ఏర్పాటు చేసుకొని జేసిబి యంత్రాలతో టిప్పర్లల్లో లోడుచేసి నిరంతరాయంగా డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన అధికారులు కంచె చేను మేసిన చందంగా అధికార పార్టీ నాయకులు, ప్రధాన పత్రికలలో పనిచేసే కొందరూ పాత్రికేయులు కలిసి అక్రమ ఇసుక రవాణా చేస్తుంటే చూసే వారు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు, ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవినీతి, అక్రమాలను వెలికితీయాల్సిన ప్రధాన పత్రికల జర్నలిస్టులు కొందరూ మీడియా ముసుగులో అక్రమ ఇసుక దందా చేస్తుంటే స్థానిక ప్రజానీకం ఇండ్లలో దుమ్ము, దూళి, పడి రహదారులు పాడవుతున్నాయనే ఆవేదనను వ్యక్తం చేస్తూ.. బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం గాక లోలోపల మదన పడుతున్నారు.

**మాజీ జెడ్పిటిసి అక్రమ ఇసుక దందా..**

బుడ్డగూడెం గ్రామంలో అధికార పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి,అతని అనుచరులు పట్టపగలే కిన్నెరసాని ఉపనది లో జేసిబి పెట్టి ట్రాక్టర్లు ద్వారా ఇసుకను మైదాన ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల ప్రక్కన డంపు చేసి రాత్రి లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బుడ్డగూడెం గ్రామస్థులను ప్రసన్నం చేసుకోని, ప్రశ్నించకుండా గిరిజనులకు గోవులను కోసుకోవడాని దానంగా ఇచ్చి యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారు. మాజీ జెడ్పిటిసి చేసే అక్రమ దందాలకు అధికారుల సపోర్టు పుష్కలంగా ఉండడంతో ప్రశ్నించాల్సిన గొంతుకలు మూగబోతున్నాయి. అర్ధరాత్రి 2 రెండు గంటల నుండి అక్రమ ఇసుక టిప్పర్లను బుడ్డగూడెం జంక్షన్ నుండి జింకలగూడెం మీదుగా సీతారమా ప్రాజెక్టు వెంబడి రవాణా చేస్తూ చెక్ పోస్ట్ ను దాటిస్తున్నారు. ప్రధాన పత్రికల పాత్రికేయులు కావడంతో ఎవరూ నోరు మెదపడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**ఒకరిని చూసి మరోకరు ఇసుక దందా.!**

మండలంలోని ప్రధాన పత్రికల పాత్రికేయులు చేస్తున్న అక్రమ ఇసుక దందాను చూసి అదే మండలానికి చెందిన శాటిలైట్ ఛానెల్, యుట్యూబ్ ఛానెల్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే జర్నలిస్టులు కిన్నెరసాని ఉపనది పరివాహక గ్రామాలైన నాగారం, ఉప్పుసాక ప్రాంతాల్లో అక్రమ ఇసుక దందా తగ్గేదెలా అంటూ వారి పంథాను జులుంపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న బూర్గంపాడు మండల రెవెన్యూ అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ జెడ్పిటిసి, ప్రధాన పత్రికల జర్నలిస్టులు, శాటిలైట్ ఛానెల్, యూట్యూబ్, పిడిఎఫ్ పత్రికలలో పనిచేసే మీడియా మిత్రులు అడ్డుఅదుపు లేకుండా చేసే అక్రమ ఇసుక దందాను అరికట్టాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఏసీబీ ఆఫీసువద్ద హై డ్రామా

**హైదారబాద్ :** తెలంగాణలో రాజకీయంగా ప్రకంపనలు రేపుతున్న ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. బంజారాహిల్స్ ఏసిబి వద్ద కేటీఆర్ వాహనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కేటీఆర్ వెంట లాయర్లను వెళ్లడానికి అనుమతించకపోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. తన వెంట లాయర్లు ఎందుకు రాకుడదు అని కేటీఆర్ అధికారులను ప్రశ్నించారు. దాదాపు అరగంటపాటు అక్కడ ఎదురుచూసిన కేటీఆర్.. చివరికి ఏసీబీ ఆఫీసులోపలికి వెళ్లకుండానే వెనుదిరిగారు.విచారణకు అడ్వకేట్‌కు అనుమతి ఇవ్వాలంటూ ఏసీబీకి కేటీఆర్ న్యాయవాది నోట్ ఇచ్చారు. నోట్ తీసుకున్న ఏసీబీ అధికారులు లాయర్లను వెంట పంపించేందుకు అనుమతించలేదు. చట్ట ప్రకారం ప్రతి పౌరుడికి ఉన్నతన హక్కులను వినియోగించుకోవచ్చునని.. లాయర్లను లోపలికి అనుమతించకపోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీసు నుంచి కేటీఆర్ వెళ్లిపోయారు. అటు నుంచి నేరుగా తెలంగాణ భవన్ కు వెళ్లి పార్టీ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. తాను చట్టాలను అనుసరించి, న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంచి అంతకుముందు సోమవారం ఉదయం నందినగర్ లోని తన తండ్రి, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఇంటికి కేటీఆర్ వెళ్లారు. అక్కడ లీగల్ టీమ్ తో కేటీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఫార్ములా ఈ కారు రేసు కేసుకు సంబంధించి ఏసీబీ ప్రశ్నలపై ఎలా స్పందించాలి, చెప్పాల్సిన సమాధానాలపై లాయర్లతో చర్చించారు కేటీఆర్. అనంతరం బీఆర్ఎస్ మాజీ మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమయ్యారు. భేటీ ముగిసిన తర్వాత కేటీఆర్ నేరుగా ఏసీబీ ఆఫీసుకు విచారణకు హాజరయ్యారు.2022 జులై లో హైదరాబాద్ లో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్ లో దాదాపు 50 కోట్లకు పైగా ప్రభుత్వ నిధులను బీఆర్ఎస్ సర్కార్, మాజీ మంత్రి కేటీఆర్ విదేశీ సంస్థలకు అనుమతులు లేకుండా మళ్లించారని ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ అనుమతి కోరారు. నెల రోజులకు గవర్నర్ జిష్ణుదేవ్ పర్మిషన్ తో ఏసీబీ అధికారులు కేటీఆర్ పై కేసు నమోదు చేశారు.

## బొంతపల్లి లో సే నో టు డ్రగ్స్ ర్యాలీ

**సంగారెడ్డి :** పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామంలో మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ నివారణకు బొంతపల్లి కమాన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎంపీడీవో ఉమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత మద్యం గంజాయి డ్రగ్స్ గుట్కా వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని స్వామి వివేకనంద స్ఫూర్తితో ముందుకు సాగాలని జానపద కళాకారుల గీతాలతో పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు వడ్డే ఎల్లయ్య మంద భాస్కర్ రెడ్డి చెన్నం శెట్టి ఉదయ్ కుమార్ సార్ రెడ్డి గారి బిక్షపతి రెడ్డి సుదర్శన్ విష్ణు పాండు యువజన సంఘాల నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజాను స్వాధీనం చేసుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు

**సిద్దిపేట :** 267 చైనా మాంజా బండల్స్ విలువ 1,19,700 సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ది మురళి బాలాజీ బుక్ డిపో సిద్దిపేట పట్టణం అతని పాత ఇల్లు పారుపల్లి స్ట్రీట్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడని మరియు రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లి పాత ఇంటిలో తనిఖీలు చేసి 267 చైనా మాంజా బండల్స్, అందాజ విలువ 1,19,700 గలవి స్వాధీనం చేసుకుని సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు అప్పగించడం జరిగింది. సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు



ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ. గ్రామాలలో పట్టణాలలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, నింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్ల పై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, కలిగి ఉన్న, సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**కరీంనగర్ :** సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ ఆధ్వర్యంలో దుర్శేడు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థి దశలో ముఖ్యంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు, మాదక ద్రవ్యాలను సేవించడం కాని, మాదక ద్రవ్యాలను వినియోగించే వారితో స్నేహం చేయకూడదని మాదక ద్రవ్యాలను వినియోగించిన, కలిగి ఉన్న కఠినమైన చట్టాలు ఉన్నాయని కఠిన శిక్షలకు గురి కావాల్సి ఉంటుంది అని తెలియజేశారు, ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించాలని చెడు వ్యసనాలకు పాల్పడవద్దని గురువుల పట్ల వినయంగా వ్యవహరించాలని కోరారు పాఠశాల ఒక దేవాలయం లాంటిదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై కూడా ఉందని తెలియజేశారు. తమ పిల్లల యొక్క నడవడికను తల్లిదండ్రులు గమనించాలని హాజరైన తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు, ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్లైన్ ధని లోన్ యాప్‌ల ద్వారా 2 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్ల ముఠా పట్టివేత

**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి :** ఆన్లైన్ ద్వారా ధని యాప్ పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు అమాయకులకు ఫోన్లు చేసి మీకు లోన్ సాంక్షన్ అయ్యిందని ఇన్స్యూరెన్స్, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కోట్ల రూపాయలు టోకరా పెట్టారు. సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ పి ఎస్ విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్ వివలాలు వెల్లడించారు. వనపర్తి టౌన్ కు చెందిన శ్రీ తోగుట రాజు, వయసు 43 సంవత్సరాలు, వృత్తి మెకానిక్, నివాసం: ఇంటి నెంబర్ 1-96/1 బాలనగర్, వనపర్తి టౌన్, తేది 17.12.2024 రోజు మధ్యాహ్నం 12:48 గంటల సమయంలో అతను ఫేస్బుక్ చూస్తుండగా, ఆష్ట్రజీనితి ఫైనాన్స్ లోన్ యాప్ ప్రకటనల పేజీ ను టచ్ చేయగా అతనికి ఒక అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి మేము ధని ఫైనాన్స్ నుంచి మాట్లాడుచున్నాము మీకు ఏమైనా లోని కావాలనా అని అడిగినారు. అందుకు అతను 3 లక్షల రూపాయలు కావలెను అన్నాడు. మూడు లక్షల లోను ఇస్తాము దానికి ప్రతి నెల 8860 రూపాయలు కట్టాలి అన్నారు. ఈ విధంగా 36 నెలలు కట్టాలి అన్నారు. కొద్దిసేపటికి స్కానర్ పంపియగా అతని కొడుకు టి అరవింద్ ఫోన్ పే నుండి ఇన్సూరెన్స్ కొరకు అని మొదటగా 6,850/-లు ధర్మేంద్ర కుమార్ పేరు పై స్కానర్ ద్వారా పంపించినాడు, మరికొద్ది సేపటికి 8860/- రూపాయలు పైన ఉన్న స్కానర్ కు పంపించినరు, దానికి ఒక తిట నెంబర్ వచ్చినది, ఇట్టి మొత్తం నైట్ వరకు అకౌంట్ లొ జమ అయిపోతది అన్నారు. నైట్ వరకు వేచి చూసిన తర్వాత అకౌంట్ లోకి ఎలాంటి లోని డబ్బు రానాందుకు అతను 8:30 గం ల సమయంలో వారికి ఫోన్ చేసినాడు. ఎలాంటి సమాధానం లేదు.

# బిజినెస్

## ఎస్బీఐ నుంచి రెండు కొత్త డిపాజిట్ పథకాలు




దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కొత్త రెండు డిపాజిట్ పథకాలను ఆవిష్కరించింది. బ్యాంకింగ్ వ్యవస్థలో తగ్గుతున్న డిపాజిట్ల నేపథ్యంలో వీటిని అందుబాటులోకి తెచ్చినట్టు స్పష్టమవుతోంది. హర్ ఘర్ లఖ్‌పతి, ఎస్‌బిఐ ప్యాట్రన్స్ పేరుతో కొత్త డిపాజిట్ పథకాలను ఆవిష్కరించామని ఎస్బీఐ ఛైర్మెన్ సిఎస్ శెట్టి తెలిపారు. బ్యాంక్ ఖాతాదారులు పొదుపు చేసిన డబ్బులు వృద్ధి చెందడంతో పాటు, ఆర్థికంగా వారికి వెసులుబాటు ఉండేలా ఈ పథకాలను రూపొందించా మన్నారు. హర్ ఘర్ లఖ్‌పతి రికరింగ్ ప్లాన్‌లో రూ.1లక్షతో పాటు తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. రికరింగ్ డిపాజిట్లకు కనీస కాలావధి 12 నెలలు కాగా, గరిష్ఠ వ్యవధి 120 నెలలుగా ఎస్‌బిఐ నిర్ణయించింది. ఎస్‌బిఐ ప్యాట్రన్స్ ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం. వయో వృద్ధులకు ఉపయోగ పడేలా ఈ పథకాన్ని రూపొందించారు. వీటిపై కనీస వడ్డీ రేటు 6.5 శాతంగా ఉంది.

## సానియా మీర్జా కొత్త ప్రయాణం మొదలు



భారత టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా కొత్త ప్రయాణం మొదలుపెట్టారు. చిన్నారుల ఫిట్‌నెస్, చదువు కోసం జూబ్లీహిల్స్‌లో 'సీసా స్పేసెస్' సంస్థతో కలిసి కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు సానియా తెలిపారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సానియా మాట్లాడుతూ.. ప్రస్తుతం చిన్నారులు అందరూ ఫోన్స్, టాబ్, టీవీలకు అతుక్కుపోతున్నారని తెలిపారు. అన్నం తినాలన్నా.. ఫోన్ లేదా టీవీ తప్పనిసరి అయిందని ఓ తల్లిగా నాకు ఈ సమస్య తెలుసునని తెలిపారు. చిన్నారులకు చదువు ఒక్కటే కాదు.. మంచి వాతావరణం, ఫిట్‌నెస్, ఆహారం ఎంతో అవసరమని ఈ అంశాల్లో సీసాతో కలిసి తాను చేయనున్నానని తెలిపారు. సీసా స్పేసెస్ భాగస్వాములైన మెగాస్టార్ చిరంజీవి కుమార్తె శ్రీజ కొణిదెల మాట్లాడుతూ%ొ% పిల్లలను తీసుకొని రావడంతో పాటు తల్లిదండ్రులు వారితో కాసేపు సమయాన్ని గడిపేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దామని చెప్పారు.

### ప్రగతి పథంలో దేశం పరుగులు..
# ప్రపంచంలో కీలకంగా మారే అవకాశం

మన దేశం అన్ని రంగాలలో ప్రగతి పథంలో పరుగులు తీస్తోంది. ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపుసంతరించుకుంటోంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా పేరు తెచ్చుకుంటోంది. కష్టించి పనిచేసే మనస్తత్వం కలిగిన ప్రజలు, సుస్థిర రాజకీయ వ్యవస్థ, పెరుగుతున్న అవకాశాలు.. ఇలా ఎన్నో కారణాలు దీని వెనుక ఉన్నాయి. ఏదేమైనా దేశ ప్రజలందరూ గర్వించదగిన విషయం ఇది. టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ఇటీవల చేసిన ప్రసంగం దీనికి నిదర్శనంగా నిలిచింది. చెన్నైలోని ఎన్ ఐటీ తిరుచ్చిలో ఇటీవల గ్లోబల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి చంద్రశేఖరన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశ ప్రగతి తదితర విషయాలపై ఆయన కీలక ప్రసంగం చేశారు. ముఖ్యంగా మూడు విషయాలను ఆయన ప్రస్తావించి, అవి దేశానికి అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. చంద్రశేఖరన్ ప్రసంగంలోని ముఖ్యాంశాలను గమనిస్తే.. దేశంలోని ఆర్థిక ప్రగతి ఈ ఏడాది కొంచెం మందగించినప్పటికీ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోంది. పునరుత్పాదక శక్తిగా మారడం, గ్లోబల్ సప్లయి చైన్ డైనమిక్స్, ఆర్టిఫీషియల్



ఇంటిలిజెన్స్ (ఏఐ) అనే మూడు అంశాలు మనకు అనుకూలంగా మారుతున్నాయి. ఇతర దేశాలలో పోల్చితే మనం బలంగా ఎదుగుతున్నాం. ఇంకా అభివృద్ధిని సాధిస్తాం. ప్రగతి పరుగులు మరింత వేగంగా కొనసాగుతాయి. ఆర్టిఫిషియన్ ఇంటిలిజెన్స్ (ఏఐ)కు 2025 బాగా కలిసివస్తుందని భావిస్తున్నారు. ఈ ఏడాది చిన్నభాషా సమూహాలు (ఎస్ఎల్ఎం)లో భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. అలాగే పెద్ద భాషా సమూహాలు (ఎల్ఎల్ఎం) వాటిని ప్రగతిని కొనసాగిస్తాయి. తక్కువ ఖర్చు, తక్కువ శక్తితో వేగవంతమైన ఫలితాలను అందిస్తాయి. చైనా ఆర్థిక వ్యవస్థ క్రమంగా క్షీణిస్తోంది. దీని వల్ల మన దేశానికి ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. ప్రపంచ వృద్ధిలో చైనా వాటా దాదాపు 30 శాతం ఉండేది. అది ప్రస్తుతం 25 శాతానికి పడిపోయింది. వచ్చే మూడు, నాలుగేళ్లలో దాదాపు 20 శాతానికి తగ్గిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ దేశంలో అంతర్గతంగా నెలకొన్న సమస్యలు దీనికి ప్రధానం కారణం. మన దేశంలో నెలకొన్న కొన్ని సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. అసమానత, వృద్ధుల సంక్షేమం, కార్మిక ఉత్పాదకత, ఉద్యోగ కల్పన వంటి సవాళ్లను దాటాలి. మన బలాలలో డిజిటల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అత్యంత ప్రధానమైంది. కానీ దీని అమలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. మన పేమెంట్ సిస్టమ్, ఆధార్, హెల్త్ కేర్, రిటైల్ బ్యాంకింగ్ సిస్టమ్ అత్యున్నతమైనవి. పునరుత్పాదకశక్తిలో మన దేశం భారీ ప్రగతి సాధిస్తోంది. ఈ రంగ ఆధారిత విద్యుత్ 45 శాతానికి చేరుకుంది. గతం దశాబ్దంలో ఇది కేవలం 30 శాతంగా ఉండేది.

# బొమ్మల తయారీ రంగంలో 239 శాతం వృద్ధి

భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ చర్యలతో తయారీ రంగం వేగంగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా తయారీ రంగంలో రారాజుగా ఉన్న చైనా భారతదేశ చర్యలకు భయపడుతుందంటే భారతదేశ తయారీ రంగ వృద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటిదాకా చైనా గుత్తాధిపత్యంలో ఉన్న బొమ్మల తయారీ రంగంలో కూడా భారత్ తన హవా చూపుతుంది. అయితే ఈ రంగంలో కూడా భారత అభివృద్ధి ఆశ్చర్యపరుస్తుంది. భారతీయ మార్కెట్లలో లభించే బొమ్మల మొత్తం నాణ్యత అభివృద్ధి చెందడంతో ఈ రంగం వృద్ధి చెందుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతీయ బొమ్మల పరిశ్రమ దిగుమతుల్లో 52 శాతం క్షీణతతో పాటు 239 శాతం ఎగుమతులు పెరిగాయని ఒక అధ్యయనం వెల్లడించింది. 2015 ఆర్థిక సంవత్సరంతో పోలిసతే పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం ఆదేశానుసారం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లక్నో నిర్వహించిన "సక్సెస్ స్టోరీ ఆఫ్ మేడ్ ఇన్ ఇండియా టాయ్స్" అనే కేస్ స్టడీలో ఈ విషయం వెల్లడైంది. భారతీయ బొమ్మల పరిశ్రమకు మరింత అనుకూలమైన ఉత్పాదక పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో ప్రభుత్వ ప్రయత్నాలు ప్రారంభించాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. 2014 నుంచి 2020 వరకు ఆరేళ్ల వ్యవధిలో తయారీ యూనిట్ల సంఖ్య రెట్టింపు కావడంతో దిగుమతి చేసుకున్న



ఇన్‌పుట్‌లపై ఆధారపడటాన్ని 33 శాతం నుంచి 12 శాతానికి తగ్గింది. ముఖ్యంగా స్థూల అమ్మకాల విలువ పెరుగుదల నమోదైందని నివేదికలో వెల్లడైంది. 10 శాతం వార్షిక వృద్ధి రేటుతో పాటు కార్మిక ఉత్పాదకతలో మొత్తం పెరుగుదల కారణంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఆస్ట్రేలియాతో సహా దేశాల్లో దేశీయంగా తయారు చేసిన బొమ్మలకు జీరో-డ్యూటీ మార్కెట్ యాక్సెస్‌తో పాటు గ్లోబల్ టాయ్ వాల్యూ చైన్‌లో దేశం ఏకీకృతం కావడం వల్ల భారతదేశం కూడా అగ్ర ఎగుమతి దేశంగా ఎదుగుతోందని నివేదిక విశ్లేషించింది. చైనా, వియత్నాం వంటి ప్రపంచంలోని ప్రస్తుత టాయ్ హబ్‌లకు భారతదేశాన్ని ఆచరణీయ ప్రత్యామ్నాయంగా ఉంచడానికి బొమ్మల పరిశ్రమ, ప్రభుత్వం స్థిరమైన సహకార ప్రయత్నాలు అవసరమని నివేదిక పేర్కొంది. సాంకేతికతలో పురోగతి, ఈ-కామర్స్ వృద్ధి, భాగస్వామ్యాలు, ఎగుమతులను ప్రోత్సహించడం, బ్రాండ్-బిల్డింగ్‌లో పెట్టుబడి పెట్టడం కీలకమని నివేదికలో నిపుణులు సూచించారు. పిల్లలతో కమ్యూనికేట్ చేయడానికి అధ్యాపకులు, తల్లిదండ్రులతో నిమగ్నమవ్వడం, సాంస్కృతిక వైవిధ్యానికి విలువ ఇవ్వడం, ప్రాంతీయ కళాకారులతో కలిసి పనిచేయడం చాలా ముఖ్య పాత్ర పోషిస్తాయని విశ్లేషించారు.

### స్వదేశంలో ఐర్లాండ్‌తో వన్డే సిరీస్..
# జట్టును ప్రకటించిన బీసీసీఐ!

ఐర్లాండ్‌తో స్వదేశంలో జరిగే వన్డే సిరీస్‌కు టీమిండియా వుమెన్స్ జట్టును బీసీసీఐ ప్రకటించింది. మూడు వన్డేల సిరీస్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌కు విశ్రాంతి ఇచ్చింది. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో వేదికగా జరుగనున్న వన్డే సిరీస్‌కు బీసీసీఐ సోమవారం 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఓపెనర్ స్మృతి మంధాన కెప్టెన్‌గా వ్యవహరించనున్నది. హర్మన్‌ప్రీత్ గాయం కారణంగా వెస్టిండ్‌తో జరిగిన తొలి రెండు టీ20ల్లో ఆడలేకపోయింది. మూడు టీ20లోకి అందుబాటులోకి వచ్చింది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లోనూ ఆడింది. గతేడాది అక్టోబర్‌లో దుబాయి వేదికగా జరిగిన మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయపడింది. ఇక వెస్టిండిస్‌తో జరిగిన మూడు మ్యాచుల్లో పది వికెట్లు పడగొట్టిన ఫాస్ట్ బౌలర్ రేణుక ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచింది. రేణుక వెన్నుముకపై ఒత్తిడి, పగులుతో ఇబ్బందిపడుతున్నది. ఈ క్రమంలో ఐర్లాండ్ సిరీస్ ఇద్దరు




ప్లేయర్లకు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. రేణుక గైర్హాజరీలో సయాలీ సత్‌ఘరే, సైమా ఠాకూర్ బౌలింగ్ బాధ్యతలను మోయనున్నారు. ఇక మూడు వన్డేలు ఐర్లాండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతాయి. అన్ని మ్యాచులు ఉదయం 11 గంటలకు మొదలవుతాయి. తొలి వన్డే 10న, రెండో వన్డే 12న, మూడో వన్డే 15న జరుగుతుంది.

**ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు..**

స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, ఉమా ఛెత్రి (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, రాఘవి బిస్త్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనూజా కన్వర్, టిటాస్ సాధు, సైమా ఠాకోర్, సయాలీ సత్‌ఘరే.

# ఇంగ్లండ్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌కు బుమ్రా దూరం !

సిడ్నీ: భారత స్పీడ్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయపడ్డ విషయం తెలిసిందే. సిడ్నీ టెస్టు రెండో రోజు అతను వెన్ను నొప్పితో బాధపడ్డాడు. డాక్టర్లు అతనికి స్కానింగ్ కూడా చేశారు. బోర్డర్ - గవాస్కర్ సిరీస్‌ను 3-1 తేడాతో ఇండియా చేజార్చుకున్న విషయం తెలిసిందే. ఆ సిరీస్‌లో బుమ్రా 32 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. కానీ త్వరలో ఇంగ్లండ్‌తో ప్రారంభంకానున్న స్వదేశీ సిరీస్‌లో బుమ్రా ఆడేది డౌట్‌గా ఉన్నది. ఆస్ట్రేలియాతో జరిగిన అయిదు టెస్టుల సిరీస్‌లో అతను సుమారు 150 ఓవర్లకు పైగా బౌలింగ్ చేశాడు. దీంతో అతనికి వెన్ను పట్టేసింది. ఆ కారణంతోనే అతను సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేకపోయాడు. వర్క్‌లోడ్ పెరగడం వల్ల వత్తిడికి గురైన బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని బీసీసీఐ మెడికల్ బృందం భావిస్తున్నది. నిజానికి బుమ్రా వెన్ను నొప్పి ఏ స్థాయిలో ఉందన్న విషయం ఇంకా తెలియదు. కానీ ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యే ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండే రీతిలో బుమ్రాను తీర్చిదిద్దాలని బీసీసీఐ భావిస్తున్నది. ఆ కారణంగానే అతనికి రెస్ట్ ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ బుమ్రాకు గ్రేడ్ వన్ క్యాటగిరీ గాయమైతే, అతను కనీసం రెండు లేదా మూడు వారాల పాటు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ గ్రేడ్ 2 గాయమైతే, అతను కోలుకునేందుకు ఆరు వారాలు పట్టవచ్చు. ఒకవేళ గ్రేడ్ 3 అయితే అప్పుడు కనీసం మూడు నెలల రెస్ట్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాంపియన్స్ ట్రోఫీ 50 ఓవర్ల ఫార్మాట్ కావడం వల్ల.. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో బుమ్రా ఏదైనా మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉందని కూడా భావిస్తున్నారు. జనవరి 22వ తేదీ




నుంచి అయిదు టీ20లు జరగనున్నాయి. ఆ తర్వాత ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేలు జరుగుతాయి.

# స్పోర్ట్స్

## టెస్టు క్రికెట్‌కు కొత్త రూపు.. రెండు డివిజిన్లుగా పోటీ.. ప్లాన్ చేస్తున్న టాప్ బోర్డులు



**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్‌కు మరింత వన్నె తెచ్చేందుకు .. మూడు క్రికెట్ బోర్డులు పెద్ద ప్లాన్ వేశాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఇండియా క్రికెట్ బోర్డులు.. టెస్టు క్రికెట్ మ్యాచ్‌లను రెండు విభాగాలుగా నిర్వహించేందుకు ప్రణాళిక చేపట్టి నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి కూడా ఈ ప్లాన్ అమలుకు రెఢీ ఉన్నట్లు తెలుస్తోంది. టెస్టులు ఆడే ఏడు జట్లు టాప్ డివిజన్‌లో, మరో అయిదు జట్లు సెకండ్ ర్యాంక్ డివిజన్‌లో పోటీ పడే రీతిలో ప్రణాళిక తయారు చేస్తున్నారు. అయితే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మాత్రం ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఉండే తరహాలో ప్లాన్ చేస్తున్నారు. ఇటీవల విజయవంతంగా ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తరహాలో.. ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ల సంఖ్యను పెంచాలనుకుంటున్నారు. ఐసీసీ చైర్మెన్ జేషా, క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మెన్ మైక్ బెయిర్డ్, ఈసీబీ చైర్మెన్ రిచర్డ్ థాంప్సన్ దీనిపై చర్చించనున్నారు. ఈనెల 12వ తేదీన ముంబైలో జరిగే మీటింగ్‌లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నది. అయితే రెండు డివిజన్లుగా పోటీ పడే టెస్టు మ్యాచ్‌లను 2027 తర్వాతే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి టూ టైర్ కాన్సెప్ట్‌ను తొలుత ఇండియన్ బోర్డు వ్యతిరేకించింది. బెస్ట్ వర్సెస్ బెస్ట్ టెస్టు మ్యాచ్‌లతో షెడ్యూల్ చాలా దెబ్బతింటుందని గతంలో రవిశాస్త్రి ఆరోపించారు. కానీ టెస్టు క్రికెట్ జీవించాలంటే, రెండు బలమైన జట్ల మధ్య పోటీ ఉండాల్సిందే అన్నారు. ప్రస్తుతం నాలుగేళ్లకు ఒకసారి రెండు ప్రధాన జట్ల మధ్య రెండు సార్లు టెస్టు సిరీస్ జరుగుతున్నది. అయితే కొత్త ప్లాన్ ప్రకారం.. మూడేళ్లకే రెండు సార్లు పెద్దపెద్ద జట్లు పోటీపడేలా ప్లాన్ చేస్తున్నారు. ఇండియా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలో టీ20 క్రికెట్ క్రేజీ ఉన్న కారణంగా.. ఈ కొత్త ప్లాన్‌ను వేగంగా అమలు చేయాలన్న ఆలోచనలో ఆ బోర్డులు ఉన్నట్లు తెలుస్తోంది. రెండు విభాగాలుగా టెస్టు క్రికెట్ నిర్వహించాలన్న కాన్సెప్ట్‌ను 2016లోనే ఐసీసీ వెల్లడించినట్లు తెలుస్తోంది. ఆరంభంలో చిన్న దేశాలకు బీసీసీఐ మద్దతు ఇవ్వడం వల్ల ఆ ప్లాన్ వికటించింది. కానీ ఇప్పుడు జే షా.. మూడు పెద్ద బోర్డుల మధ్య టెస్టు క్రికెట్ నిర్వహణకు అనుకూలం ఉన్న కారణంగా.. ఆ కాన్సెప్ట్‌కు మళ్లీ జీవం పోసినట్లుగా అయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ గందరగోళంగా ఉన్నట్లు కొన్ని దేశాలు ఆరోపిస్తున్న నేపథ్యంలోనూ కొత్త కాన్సెప్ట్‌కు గ్రీన్ సిగ్నల్ దక్కే అవకాశాలు ఉన్నాయి.

# పార్వతి దేవిగా కాజల్ అగర్వాల్..

## 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.




# డైలమాకు చెక్..

## అజిత్‌కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ థియేటర్లలోకి వచ్చేది అప్పుడే

అభిమానులను ఊపిరాడకుండా చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్ కుమార్ ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గుడ్ బ్యాడ్ అగ్లీ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని వార్తలు వచ్చినా.. రిలీజ్ విషయంలో డైలామా కొనసాగుతూనే ఉంది. ఫైనల్‌గా మేకర్స్ విడుదలపై క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్ ఒకటి షేర్ చేశారు. వేరే లెవల్ ఎంటర్‌టైన్‌మెంట్ కోసం డేట్ లాక్ చేశాం.. అంటూ లాంచ్ చేసిన పోస్టర్‌లో అజిత్ కుమార్ చేతిలో పిస్టోల్ పట్టుకొని సాల్ట్ పెప్పర్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. యోగిబాబు, రాహుల్ దేవ్, అర్జున్ దాస్, సునీల్, ప్రభు ఇతక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అజిత్ కుమార్ దీంతోపాటు మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో విదాముయార్చి సినిమా కూడా చేస్తున్నాడు. అజిత్ సార్ నాకు ఈ జీవితకాల అవకాశాన్ని అందించినందుకు ధన్యవాదాలు. నా కల నెరవేరింది. చివరి రోజు షూటింగ్.. ఎంత అందమైన ప్రయాణం..లవ్ యూ సో మచ్ సార్ అంటూ అధిక్ రవిచంద్రన్ షేర్ చేసిన వీడియో, ఫొటో ఇప్పటికే నెట్టింట రౌండప్ చేస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి




# ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను

## మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# హాలీవుడ్ స్టైల్‌లో యశ్ బాస్..

## టాక్సిక్ ఫస్ట్ లుక్ లాంచ్ టైం ఫిక్స్

కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం టాక్సిక్ పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ట్యాగ్‌లైన్‌తో వస్తోంది. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్తను షేర్ చేశాడు యశ్. టాక్సిక్ ఫస్ట్ లుక్‌ను జనవరి 8న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బ్రదర్-సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కథానుగుణంగా బెంగళూరు, శ్రీలంకలో టాక్సిక్ షూటింగ్ కొనసాగించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com